




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :14 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ గురువారం- 16 - అక్టోంబర్ - 2025


## నకిలీ మద్యం నివారణకు మరిన్ని కఠిన చర్యలు




2 లో

- క్యూఆర్ కోడ్ స్కాన్ చేశాకే అమ్మకాలు
- రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు మరిన్ని చర్యలు చేపట్టిన ప్రభుత్వం
- ఇకపై క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేశాకే మద్యం అమ్మేలా నిబంధన
- మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు

## నేడు ఏపీలో

# ప్రధాని మోదీ పర్యటన

- శ్రీశైలం, కర్నూలులో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ప్రధాని
- పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు
- గూగుల్ రాక వెనుక ప్రధాని, కేంద్ర మంత్రుల చొరవ ఉందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని మోదీ
- ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తు చేశారు



ప్రధాని పర్యటనపై మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని సీఎం తెలిపారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోందని చెప్పారు.ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. - మిగతా 2 లో

## సమిష్టి కృషివల్లే

## రాష్ట్రానికి గూగుల్ రాక



- అందరం గర్వపడాల్సిన సమయం
- రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- విశాఖలో 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్
- భారత చరిత్రలోనే ఇది అతిపెద్ద సింగిల్ ఎఫ్‌డీఐ అన్న మంత్రి లోకేశ్
- ప్రాజెక్టు ద్వారా 1.88 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందని వ్యాఖ్య
- గూగుల్ రాకుండా వైసీపీ నేతలు మెయిల్స్ పెట్టారని ఆరోపణ
- రాబోయే రోజుల్లో ప్రతివారం ఒక కొత్త ప్రాజెక్టు ప్రకటన ఉంటుందని వెల్లడి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. టెక్ దిగ్గజం గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో విశాఖపట్నంలో తన డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఇది భారత చరిత్రలోనే అతిపెద్ద సింగిల్ ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌డీఐ) అని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లోకేశ్ ఈ వివరాలు వెల్లడించారు. - మిగతా 2 లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకల దీపక్‌రెడ్డి



2 లో

- జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి ఖరారు
- గతంలో ఓటమి పాలైనా ఆయనకే మరోసారి అవకాశం
- బీఆర్ఎస్ తరపున నామినేషన్ దాఖలు చేసిన మాగంటి సునీత
- కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన నవీన్ యాదవ్
- ప్రధాన పార్టీల మధ్య త్రిముఖ పోటీతో వేడెక్కిన రాజకీయం

## మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ ఎదుట

## లొంగిపోయిన మల్లోజుల వేణుగోపాల్

- మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌కు ఆయుధాన్ని సమర్పించిన వేణుగోపాల్
- మీడియా ముందు లొంగిపోయిన మావోయిస్టు పార్టీ అగ్రనేత,మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్‌ను ప్రవేశపెట్టిన మహారాష్ట్ర పోలీసులు
- మావోయిస్టు పార్టీలో రెండో స్థానంలో చలామణి అయిన ఆయన, మహారాష్ట్రలోని గడ్చిరోలీలో పోలీసుల ఎదుట లొంగిపోయారు



లొంగిపోయిన మావోయిస్టు పార్టీ అగ్రనేత, మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్‌ను మహారాష్ట్ర పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా పాల్గొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు ఒక్కొక్కరిగా వచ్చి తమ ఆయుధాలను ముఖ్యమంత్రికి సమర్పించారు. జనజీవన స్రవంతిలో కలిసిపోయిన వారికి సీఎం భారత రాజ్యాంగం ప్రతులు అందజేశారు. వారి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ ప్రధాన స్రవంతిలోకి ఫడణవీస్ ఆహ్వానించారు. 40 ఏళ్లుగా మావోయిస్టులతో ప్రభావితమైన గడ్చిరోలీలో నక్సలిజాన్ని అంతం చేసే ప్రక్రియ మొదలైందని ఫడణవీస్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. వేణుగోపాల్ అలియాస్ భూపతి లొంగుబాటు ఇందులో కీలకమన్న సీఎం, 40 ఏళ్ల క్రితం గడ్చిరోలీలో అహేరీ సిరోంచాను ప్రారంభించిన వారిలో ఆయన - మిగతా 2 లో

## 2040 నాటికి తొలి

## మానవసహిత జాబిల్లి యాత్ర

- అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడి
- భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తొలి మానవసహిత అంతరిక్ష మిషన్ 'గగన్‌యాన్' 2027 నాటికి సిద్ధం అవుతుందని ఇస్రో వెల్లడి
- సిబ్బందితో కూడిన చంద్రుడిపై తొలి యాత్ర చేపట్టాలని ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్



భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తొలి మానవసహిత అంతరిక్ష మిషన్ 'గగన్‌యాన్' 2027 నాటికి సిద్ధం అవుతుందని ఇస్రో వెల్లడించింది. 2040 నాటికి సిబ్బందితో కూడిన చంద్రుడిపై తొలి యాత్ర చేపట్టాలని ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ తెలిపారు. అందుకు అనుగుణంగానే 2040 నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఝూరండ్ రాజధాని రాంచీలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 35 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ**

అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడించారు. 2026లో వ్యోమమిత్ర అనే రోబోను - మిగతా 2 లో

## పండగ ఆఫర్లతో సైబర్ వల



2 లో

- ఆన్‌లైన్ షాపింగ్‌లో జాగ్రత్త అంటూ పోలీసుల హెచ్చరిక!
- పండగ సీజన్‌లో పెరిగిన సైబర్ మోసాలపై హైదరాబాద్ పోలీసుల హెచ్చరిక
- నకిలీ వెబ్‌సైట్లు, ఏపీకే ఫైల్స్‌తో ఆన్‌లైన్ షాపర్లే లక్ష్యంగా మోసాలు
- గిఫ్ట్ ఆఫర్ నమ్మి రూ.1.40 లక్షలు నష్టపోయిన సికింద్రాబాద్ మహిళ
- ఫేక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి వృద్ధుడురూ. 1.02 లక్షలు పోగొట్టుకున్న వైనం
- గుర్తుతెలియని లింకులు, యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచన
- మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు




## కేసీఆర్ ఫొటో లేకుండానే 33 జిల్లాల యాత్రకు కవిత శ్రీకారం

- నాపై కుట్ర చేసి బీఆర్ఎస్ నుంచి బయటకు గెంటేశారు
- అందుకే కేసీఆర్ ఫొటోను ఉపయోగించడం లేదు: కవిత
- 'జాగృతి జనం బాట' యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన కవిత
- పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోలు
- సామాజిక తెలంగాణ అన్నందుకు తన మీద కుట్రలు చేశారన్న కవిత

సామాజిక తెలంగాణ కోసం నిలబడినందుకే తనపై కుట్రలు చేసి బీఆర్ఎస్ నుంచి తనను బయటకు పంపించారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు రావాలని పిలుపునివ్వడం తప్పా అని ఆమె ప్రశ్నించారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ, సామాజిక తెలంగాణను - మిగతా 2 లో

## ఆంధ్రప్రదేశ్‌పంచాయతీ పరిపాలన వ్యవస్థలో

# వినూత్న సంస్కరణలు చేపట్టాం: పవన్ కల్యాణ్

పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పునర్వ్యవస్థీకరణతో మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు.



అమరావతి, అక్టోబరు15 : పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ శాఖ పునర్వ్యవస్థీకరణతో మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. ఈ రోజు(బుధవారం) మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌తో వారు పలు కీలక అంశాలపై చర్చించారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టినందుకు పవన్ కల్యాణ్‌కి ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. 10వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ పవన్ కల్యాణ్ నూతన ఉత్తేజాన్నిఇచ్చారని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని కొనియాడారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పవన్ కల్యాణ్ పునర్వ్యవస్థీకరణ చేపట్టారని ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# శాశ్వత శాంతికి నిరీక్షణ



గత రెండేళ్లుగా అపారమైన ప్రాణనష్టాన్నీ, కనీవినీ ఎరుగని విధ్వంసాన్నీ చవిచూసిన గాజా ఇప్పుడు ప్రశాంతంగా ఉంది. ఇజ్రాయెల్%-%హమాస్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ద్వారా సమకూరిన విజయాన్ని శాంతిగా మలచుకోవాల్సిన బాధ్యత మీదేనంటూ ఇజ్రాయెల్ పార్లమెంటు కెన్‌సెట్‌నుద్దేశించి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పటం... ఆయన గత కాలపు అధ్యక్షులందరికన్నా గొప్ప స్నేహితుడని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ కీర్తించటం ప్రపంచ ప్రజానీకమంతా వీక్షించింది. హమాస్ చెరలో మిగిలిన 20మంది ఇజ్రాయెల్ పౌరులూ విడుదల కావటం, అటు ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న దాదాపు 10,000 మంది పాలస్తీనా పౌరుల్లో 1,718 మందిని ఆ దేశం విడుదల చేయటం పూర్తయింది. విముక్తులై సొంతగడ్డపై అడుగుపెట్టిన బందీలకూ, ఖైదీలకూ లభించిన అపూర్వ స్వాగతాలు గమనిస్తే వారి కోసం అయినవారు ఎంత ఆత్రంగా నిరీక్షించారో అర్థమవుతుంది. బందీలది రెండేళ్ల చెర అయితే ఖైదీలది అంతకన్నా చాలా ఎక్కువ. వారిలో మూడేళ్ల నుంచి ఇరవయ్యేళ్ల వరకూ జైళ్లలో మగ్గుతున్నవారున్నారు. పలువురికి తిరిగి పాలస్తీనాలో అడుగుపెట్టేందుకు అనుమతి లేదంటూ ఈజిప్టుకు తరలించారు. అసలు చాలామందికి వెళ్లి నివసించేందుకు కొంపా గోడూ లేవు. అవన్నీ క్షిపణి దాడుల్లో కుప్పకూలాయి. శాంతి అంటే కేవలం యుద్ధం లేకపోవటమో, కాల్పుల విరమణకు అంగీకరించ టమో కాదు. పశ్చిమాసియాకు సంబంధించినంతవరకూ అదెంత మాత్రమూ సరిపోదు. ఎందుకంటే అక్కడ ఎంత త్వరగా కాల్పుల విరమణ ఒప్పందం కుదురుతుందో, అంత త్వరగానూ ఉల్లంఘనలు కూడా మొదలైపోతాయి. యుద్ధానికీ, యుద్ధానికీ మధ్య ఏర్పడే తాత్కాలిక ఉపశమనంగా అది మారిపోయింది. 1978లో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న జిమ్మీ కార్టర్ కాలంలో కుదిరిన క్యాంప్ డేవిడ్ ఒప్పందం మొదలుకొని ఇందుకు ఎన్ని ఉదాహరణలైనా చూపవచ్చు. చిత్రమేమంటే 1993లో కుదిరిన ఓస్లో%-%1 ఒప్పందం ద్వారా ఇజ్రాయెల్ ఉనికిని పాలస్తీనా విమోచన సంస్థ (పీఎల్ఓ) గుర్తించగా, పాలస్తీనా ప్రజలకు 'నిజమైన ప్రతినిధి'గా పీఎల్ఓను ఇజ్రాయెల్ గుర్తించింది. కానీ అందువల్ల పీఎల్ఓకు ఒరిగింది లేకపోగా, అది వలసవాద పోలీసు దళంగా మిగిలింది. దాన్ని నీరుగార్చేందుకు అనంతర కాలంలో హమాస్‌కు పురుడుపోసింది కూడా ఇజ్రాయెలే. 1995 నాటి ఓస్లో%-%2 ఒప్పందమూ ఇంతే. ఇలా ఇరుపక్షాల మధ్యా కుదిరిన మధ్య వర్తిత్వాలూ, రాజీలూ అసంఖ్యాకం. కానీ వైమానిక, క్షిపణి దాడులు వాస్తవం... శాంతి మిథ్య. ఇజ్రాయెల్‌కు నిరంతరాయంగా అమెరికా సైనిక సాయం అందుతూనే ఉంటుంది. హమాస్ ఉగ్రదాడి తర్వాత 2023 నుంచి ఇంతవరకూ ఇజ్రాయెల్‌కు లభించిన అమెరికా సైనిక సాయం విలువ 2,200 కోట్ల డాలర్ల పైమాటే. తాజా ఒప్పందం హమాస్ 72 గంటల్లో తన దగ్గరున్న బందీలందరినీ విడుదల చేయాలని, చనిపోయివుంటే మృతదేహాలు అప్పగించాలని నిర్దేశించింది. కానీ మొత్తం 20 అంశాల్లోనూ ఇజ్రాయెల్‌కు నిర్దిష్ట కాలపరిమితిని సూచించే ప్రతిపాదనలేవీ లేవు. అసలు స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుపై స్పష్టత లేదు. ధ్వంసమైన ఆవాసప్రాంతాల పునర్నిర్మాణం సంగతి, జవాబుదారీతనం ఊసు లేదు. ఒక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా గాజాను తీర్చిదిద్దుతామని ఇప్పటికే ట్రంప్ చెప్పారు. దాని ప్రసక్తి ఇందులో లేకపోయినా చివరకు ఆ దిశగా పావులు కదిపేలా పరిణామాలు ఉండబోతాయన్నది స్పష్టం. అటు షర్మ్ అల్ షేక్‌లో ఆర్భాటంగా జరిగిన శిఖరాగ్ర శాంతి సదస్సుకు నెతన్యాహూ రాకపై తుర్కియే, ఇరాక్‌లు అభ్యంతరం చెప్పటంతో చివరి నిమిషంలో ఆయన ఆగిపోవటమైనా... ఈ సదస్సుకు ఆఖరి నిమిషంలో ఆహ్వానం అంది వచ్చిన పాలస్తీనా అధ్యక్షుడు మహ్మూద్ అబ్బాస్ ప్రేక్షకుడిగా మిగిలిపోవటమైనా జరగబోయేదేమిటో సూచిస్తోంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ చొరవ తీసుకుని ట్రంప్ దగ్గరకు ఆయన్ను తీసుకెళ్లటం, వారిద్దరూ కొన్ని సెకన్లు సంభాషించుకోవటం చిన్నపాటి ఓదార్పు. ఎన్ని లోటుపాట్లున్నా ఇప్పుడు కుదిరిన ప్రశాంతత శాశ్వతం కావాలని ఆశించనివారంటూ వుండరు. అది సాకారం కావాలంటే ప్రపంచ ప్రజాభిప్రాయం ఇంకా పదునెక్కాలి. దురాక్రమణలు కనుమరుగై స్వేచ్ఛాయుత పాలస్తీనా దిశగా అడుగులు పడాలి.

# నేడు ఏపీలో ప్రధాని మోదీ పర్యటన



**మొదటిపేజీ తరువాయి** - 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తు చేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందని, గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారని ప్రశంసించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారని తెలిపారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని, దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పెట్టుబడి అని చెప్పారు. **ఆ తప్పులు సరి చేయడానికే చాలా సమయం :** విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. పాలనాపరంగా అనేక తప్పులు చేశారని వాటిని సరిచేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామని, రేపు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల రోజులుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. **రాష్ట్రంలో సంపద సృష్టి జరుగుతుంది :** రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని, సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతుందన్నారు. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని స్పష్టం చేశారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా మనం అంతా పని చేయాలని పిలుపునిచ్చారు.

**శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ :** గురువారం ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం చెప్పారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ రాబోతోందని, తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని చెప్పారు. గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేశ్ కృషి ప్రశంసనీయమని టెలికాన్ఫరెన్సులో మంత్రులు, నేతలు చెప్పారు.

# సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక

**మొదటిపేజీ తరువాయి** -

ఈ ప్రాజెక్టు కేవలం రాష్ట్రానికే కాదని, యావత్ భారతదేశానికే గర్వకారణమని ఆయన అన్నారు. అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ ఇదేనని తెలిపారు. ఈ ఒక్క పెట్టుబడితోనే రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,000 ఉద్యోగాలు లభిస్తాయని, రాబోయే ఐదేళ్లలో స్థానిక ఆర్థిక వ్యవస్థపై దాదాపు రూ.48 వేల కోట్ల సానుకూల ప్రభావం చూపుతుందని వివరించారు. "గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలను మార్చినట్లే, ఇప్పుడు గూగుల్ విశాఖ దశను మార్చబోతోంది" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ భారీ ప్రాజెక్టును సాధించడం వెనుక సీఎం చంద్రబాబు దార్శనికత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషి ఉందని లోకేశ్ తెలిపారు. గూగుల్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాల్లో కీలక సవరణలు చేసిందని, ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంపూర్ణ సహకారం అందించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉండటం వల్లే ఇంత వేగంగా పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నామని అన్నారు.

**గత వైసీపీ ప్రభుత్వంపై లోకేశ్ విమర్శలు**

గత వైసీపీ ప్రభుత్వంపై ఈ సందర్భంగా లోకేశ్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రానికి గూగుల్ రాకుండా అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ఆ సంస్థకు వ్యతిరేకంగా మెయిల్స్ పంపారని ఆయన ఆరోపించారు. వారి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి జరగలేదని, పెట్టుబడిదారులు భయపడి పారిపోయారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చామని అన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ఇకపై ప్రతి వారం ఒక కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన ఉంటుందని లోకేశ్ స్పష్టం చేశారు.

# నకిలీ మద్యం నివారణకు మరిన్ని కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి** -

రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం మరింత కఠిన తరం చేసింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌లో స్కాన్ చేశాకే దుకాణ దారులు మద్యాన్ని విక్రయించాలని నిబంధన అమల్లోకి తెచ్చింది. ప్రతి దుకాణం, బార్ ముందు బోర్డులు పెట్టాలని నిర్దేశించింది. తనిఖీల వివరాల నమో దుకు రిజిస్టర్ ఏర్పాటు సహా అబ్కారీ శాఖ అధికారులు రోజూ సంత కం చేయాలనే నిబంధన అమల్లోకి తెచ్చింది. ప్రజల ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం సరికొత్త కంట్రోల్ రూం, వాట్సప్ హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిబంధనలు తీసుకువచ్చింది. మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. నకిలీ మద్యం నివారణకు పలు నిబంధనలు అమ ల్లోకి తెస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా పేరిట ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రతి మద్యం బాటిల్‌ను క్యూర్ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని ప్రభుత్వం నిబంధన విధిం చింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని నిబంధనల్లో తెలిపింది.

**ప్రతి మందు దుకాణం ముందు బోర్డులు :** ప్రతి దుకాణం, బార్‌ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శించాలని తెలిపింది. "ఇక్కడ విక్రయించే మద్యం క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది, నాణ్యమైనదని ధృవీకరించాం" అని బోర్డులు పెట్టాలని నిర్దేశించింది. వినియోగదారులకు విక్రయానికి ముందే, అమ్ముతున్న ప్రతి మద్యం బాటిల్ యొక్క ప్రామాణికతను ధృవీకరించాలని ఆదేశించింది. మద్యం బాటిల్‌పై సీల్, మూత, హోలోగ్రామ్ స్థితి, ప్రామాణికతను తనిఖీ చేయాలని స్పష్టం చేసింది. ప్రతి దుకాణం, బార్‌లో "డైలీ లిక్కర్ జెన్యూన్?నెస్ వెరిఫికేషన్ రిజిష్టర్" అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అమ్మిన మద్యం బ్రాండ్లు, బ్యాచ్ నంబర్, రిజిష్టర్‌లో నమోదు చేయాలని తెలిపింది. క్యూఆర్ తనిఖీ చేసిన సమయం, స్టాంప్, స్టేటస్ ఫలితాలను రిజిష్టర్‌లో నమోదు చేయాలని సూచించింది. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డేటా ద్వారా ఆ వివరాలను రియల్-టైమ్ డేటాలో ప్రదర్శించాలని నిబంధనల్లో తెలిపింది. **రోజూ ర్యాండం విధానంలో తనిఖీలు :** ఎక్సైజ్ సిబ్బంది ప్రతి రోజూ మద్యం దుకాణం, బార్లలో ర్యాండం విధానంలో తనిఖీలు చేయాలని తాజాగా ప్రభుత్వం ఆదేశించింది. తనిఖీల వివరాలను దుకాణంలోని రిజిష్టర్‌లో నమోదు చేసి ఎక్సైజ్ అధికారి రోజూ సంతకం చేయాలని సూచించింది. మద్యం తయారీ డిపో నుంచి మద్యం స్టాక్ అందిన తర్వాత, ప్రతి షాప్, బార్‌లో ప్రతి సరుకులోని కనీసం 5% బాటిళ్లను స్కాన్ చేయాలని నిబంధన అమల్లోకి తెచ్చింది. బ్యాచ్ వెరిఫికేషన్ సర్టిఫికెట్‌పై లైసెన్స్‌దారు సంతకం చేయాలని నిబంధనల్లో స్పష్టం చేసింది. సర్టిఫికెట్‌ను డైలీ లిక్కర్ జెన్యూన్‌నెస్ వెరిఫికేషన్ రిజిష్టర్‌లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

**నకిలీ మద్యం పట్టుబడితే లైసెన్సు రద్దు :** తనిఖీల్లో నకిలీ మద్యం కనుక్కుంటే వెంటనే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. అధికారి లేదా లైసెన్సు దారుడు నకిలీ మద్యం పై ఫిర్యాదు చేయకపోతే నకిలీ మద్యానికి సహకరించడం, నిర్లక్ష్యంగా ఉన్నట్లు గుర్తించాలని నిబంధనల్లో తెలిపారు. నకిలీ మద్యం పట్టుబడితే లైసెన్సు రద్దు చేయడం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ మద్యంపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు 24 గంటలు పనిచేసే పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని ప్రభుత్వం ఆదేశించింది. కంట్రోల్ రూం, వాట్సప్ హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసి సమర్థంగా నిర్వహించాలని స్పష్టం చేసింది. ఫిర్యాదులను 24 గంటల్లోనే విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ప్రభుత్వం నిర్దేశించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని అబ్కారీ శాఖ ఎండీ, ఏపీ బేవరేజస్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. **మద్యం షాపుల ముందు లిక్కర్ చెకింగ్ డివైజ్?లు :** ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర సమావేశమయ్యారు. నకిలీ మద్యం కేసు, జిల్లాలో రాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి అద్భుతమైన అభివృద్ధి రాబోతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వైఎస్సార్సీపీ నేతలు రాష్ట్రంలో అస్థిరత తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచీ జరగడం దురదృష్టకరమని చెప్పారు. అన్ని మద్యం షాపుల ముందు లిక్కర్ చెకింగ్ డివైజ్ పెడుతున్నామని, సామాన్యుడు కూడా ఆ డివైజ్‌లలో చెక్ చేసుకోవచ్చన్నారు. సహజ మరణాలను కూడా లిక్కర్ మరణాలుగా చూపించాలని చూస్తు ్నారని, ప్రజలను భయాందోళనలకు గురి చేయాలని చూస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. జగన్ జె బ్రాండ్స్ పెట్టి నకిలీ మద్యంతో దోపిడీ చేశాడని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంటే వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనార్దన్ లాకప్?లో ఉండగా జోగి రమేష్ పేరు చెపుతాడని ఎలా తెలుసని మైలవరం ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాద్ ప్రశ్నించారు.

# మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ ఎదుట లొంగిపోయిన మల్లోజుల వేణుగోపాల్

**మొదటిపేజీ తరువాయి** - కూడా ఒకరని గుర్తుచేశారు. అహేరీ సిరోంచాకు భూపతి, మేధోపరమైన మద్దతు లాజిస్టిక్‌లను అందించారని వివరించారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి 60 మంది నక్సలైట్లతో కలిసి లొంగిపోయారు. ఈయన నక్సలైట్లను నియమించడం, దాడులకు ప్రణాళికలు రచించేవారు. గత నెల రోజులుగా ఆయనను జనజీవన స్రవంతిలోకి రావాలని మా పోలీసులు మాట్లాడారు. ఆయన కూడా అగ్రనాయకత్వం నక్సల్ వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని చెప్పి లొంగిపోయారు. మహారాష్ట్రలో నక్సలిజానికి వెన్నుముక విరిగిపోయింది. దీని తర్వాత ఛత్తీస్?గఢ్?లో ఉన్న నక్సలైట్లు కూడా లొంగిపోయేందుకు చూస్తారు. ఈ సందర్భంగా గడ్చిరోలి పోలీసులకు రూ. కోటి నజరానా ప్రకటిస్తున్నాం.

**ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం హర్షం :** మావోయిస్టు అగ్రనేత సహా 60 మంది లొంగిపోవడంపై ఛత్తీస్?గఢ్? ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ స్పందించారు. "61మంది నక్సలైట్లు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేంద్ర హోం మంత్రి అమిత్ షా నాయకత్వంలో చేసిన కృషికి ఫలితంగానే నక్సలిజం అంతం కాబోతుంది. ఆ ప్రక్రియలో ఇదో కీలక మైలురాయి." అని ఆయన అన్నారు. మావోయిస్టు పార్టీలో రెండో స్థానంలో చలామణి అయిన ఆయన, మహారాష్ట్రలోని గడ్చిరోలీలో పోలీసుల ఎదుట మంగళవారం లొంగిపోయారు. ఆయుధాలను వీడి 60 మంది మావోయిస్టులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. మల్లోజుల వేణుగోపాల్‌రావు సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు ఈయన మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో చేరారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల వేణుగోపాల్? బహిరంగ లేఖలు రాస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్ బ్యూరో నుంచి బయటకు వచ్చారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడిన ఆయనపై వందకు పైగా కేసులు ఉన్నాయి.

# కేసీఆర్ ఫొటో లేకుండానే 33 జిల్లాల యాత్రకు కవిత శ్రీకారం



**మొదటిపేజీ తరువాయి** - ఇంకా సాధించలేకపోయామని ఆమె వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో 'జాగృతి జనం బాట' యాత్ర పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సామాజిక చైతన్యం కోసమే ఈ యాత్ర అని స్పష్టం చేశారు. తమ దారులు వేరైనప్పుడు కేసీఆర్ ఫొటోను ఉపయోగించడం సముచితం కాదని భావించినట్లు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే ప్రజల జీవితాలు బాగుపడతాయని అనేకమంది ప్రాణత్యాగాలు చేశారని కవిత అన్నారు. నాలుగు నెలల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ యాత్రలో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చాలా తెలివైనవారని, వారికి అన్నీ విషయాల పట్ల అవగాహన ఉంటుందని కవిత అన్నారు. యువత, మహిళలను మరింత చైతన్యవంతులను చేస్తామని ఆమె పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకల దీపక్‌రెడ్డి



**మొదటిపేజీ తరువాయి** - జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సంబంధించి అభ్యర్థిని బీజేపీ ప్రకటించింది. ఈ మేరకు లంకల దీపక్?రెడ్డి పేరును ఆ పార్టీ హైకమాండ్ ఖరారు చేసింది. పార్టీ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఇప్పటికే తమ అభ్యర్థులను కాంగ్రెస్?, బీఆర్ఎస్?లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా బీజేపీ అభ్యర్థిని ప్రకటించడంతో ఎన్నికల ప్రచారం ఊపందుకోనుంది. గతంలోనూ పోటీచేసిన దీపక్? రెడ్డి : 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బీఆర్ఎస్? ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయన మృతితో ఆ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11వ తేదీన పోలింగ్ నిర్వహించి 14న ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు.

# 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర




**మొదటిపేజీ తరువాయి** - అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నామని తెలిపారు. అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ వెల్లడించారు. "2040 నాటికి స్వదేశీ సిబ్బందితో చంద్రుడిపై మిషన్ పూర్తి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకాలు ఇచ్చారు. దీని ద్వారా మన పౌరులను చంద్రుడిపైకి దింపి సురక్షితంగా తిరిగి తీసుకురావాలి. మోదీ స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో అంతరిక్ష రంగానికి సంస్కరణలు ప్రవేశపెట్టారు. భారతీయ అంతరిక్ష కేంద్రం 2035 నాటికి అందుబాటులోకి వస్తుంది. అంతరిక్షంలో ప్రారంభ మాడ్యూల్స్ 2027 నాటికి అందుబాటులోకి వస్తాయి. కొన్ని సంవత్సరాల క్రితం అంతరిక్ష రంగంలో కేవలం ఒకటి లేదా రెండు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవి. కానీ, ఈరోజు ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై 300 కంటే ఎక్కువ మంది పనిచేస్తున్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయి. 35 సంవత్సరాల క్రితం కంప్యూటర్ విప్లవాన్ని ఎవరూ ఊహించనట్లుగా, అలాగే , రోబోటిక్స్ అంతరిక్ష పరిశోధన తదుపరి యుగాన్ని నిర్వచిస్తాయి"

# పండగ ఆఫర్లతో సైబర్ వల

**మొదటిపేజీ తరువాయి** - పండగ సీజన్ సమీపిస్తుండటంతో ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు. దీపావళి సందర్భంగా సైబర్ నేరగాళ్లు భారీ డిస్కౌంట్లు, బహుమతుల పేరుతో వినియోగదారులను ఆకర్షించి, ఆర్థికంగా మోసగిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ ఈ-కామర్స్ సైట్లు, ప్రమాదకరమైన ఏపీకే ఫైల్స్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.

# ధాన్యం కొనుగోళ్లపై దిశా నిర్దేశం



**మొదటిపేజీ తరువాయి** - వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని వివరించారు. ధాన్యం కొనుగోలు వివరాలను సత్వరమే నమోదు చేయాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు జరగాలని అధికారులకు ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు అందరూ.. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ముందుకు వెళ్లాలని సూచించారు. మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు.

సంపాదకీయం

# ఢిల్లీలో కొత్త ఆరంభం

మూడుసార్లు కౌన్సిలర్‌గా పనిచేసి, తొలిసారి ఎమ్మెల్యే అయిన ఒక మహిళ నేరుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించడం విశేషమే. దేశరాజధాని నగరాన్ని స్వాధీనం చేసుకోవడానికి ఓ యుద్ధమే చేసిన భారతీయ జనతాపార్టీ, ఆ విలువైన స్థానాన్ని రాజకీయాల్లో కాకలు తేరిన పురుష పుంగవులకు కాకుండా అక్షరాలు దిద్దుతున్న రేఖాగుప్తాకు అప్పగించడం విచిత్రమే. ముఖ్యమంత్రుల ఎంపికలో కొత్తదనాన్ని చూపుతూ వస్తున్న బీజేపీ, ఆప్ అధినేతనే ఓడించిన మాజీ ముఖ్యమంత్రి తనయుడిని సైతం పక్కనబెట్టింది. ముమ్మారు నెగ్గిన వ్యక్తిని స్పీకర్ పదవిలో కూచోబెట్టింది. బీజేపీకి ఉన్న పద్నాలుగుమంది ముఖ్యమంత్రుల్లో ఏకైక మహిళ రేఖ. పరివార్ మూలాలతో ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకురాలిగా ఎదిగివచ్చిన ఆమె సమర్థత విషయంలో అనుమానాలు లేకున్నా పాలనానుభవం లేనిమాట నిజం. ఢిల్లీ ఓటర్లలో మహిళలు ఎక్కువ, బీజేపీ ఓటర్లలోనూ పైచేయి వారిదే కనుక రేఖను సీఎం చేశారని ఓ విశ్లేషణ. ఆర్థికంగా వెన్నుదన్నుగా ఉన్న వ్యాపారవర్గాన్ని సంతృప్తిపరచే ఉద్దేశమూ ఉన్నదట. ఇప్పటివరకూ ఉన్న ఏకైక మహిళా ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి అన్నివిధాలా పోటీపెట్టడానికేనని కొందరంటారు. మహిళా ఓటుబ్యాంకును బీజేపీ నమ్ముకుందని, పలుపథకాలు, హామీలతో దానిని విస్తరించుకున్నదని కొందరు గుర్తుచేస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీవాసులకు పరిచయం ఉన్న, పార్లమెంట్ ఎన్నికల్లోనూ పోటీచేసిన నాయకులకంటే,? పెద్దగా ప్రచారంలో లేని, చెడ్డపేరుకు అవకాశమేలేని ఓ కొత్తమొఖం ఉత్తమమని పార్టీ పెద్దలు అనుకొని వుంటారు. ఒక మహిళ ఉన్నతస్థానంలోకి వస్తే దానికదే చర్చనీయాంశం కనుక, రేఖ రాకమీద మరికొంతకాలం విశ్లేషణలు సాగవచ్చు. అన్ని సామాజికవర్గాలకు సముచిత ప్రాతినిధ్యంతో మంత్రివర్గం ఏర్పాటు, ఆయుష్మాన్ భారత్‌లోకి ఢిల్లీని తీసుకురావడం ఇత్యాది నిర్ణయాలతో రేఖ పాలన మొదలైంది. ఆప్ సుదీర్ఘపాలనమీద విరక్తిచెందారో, ఆ పార్టీ ఉన్నంతకాలం బీజేపీతో నిత్యఘర్షణలవల్ల తమకు అన్యాయం జరుగుతుందనుకున్నారో తెలియదు కానీ ఊహించనంత ఘనంగా బీజేపీకి ఢిల్లీ ప్రజలు అధికారం కట్టబెట్టారు. కేజ్రీవాల్ నిర్ణయాలకు లెఫ్టినెంట్ గవర్నర్ మోకాలడ్డటం, సీఎంగా ఉంటూ కూడా ఈయన దీక్షలు, ధర్నాలు చేయడం, ఎల్‌జీ అధికారాలు, పరిధులు, పరిమితులమీద న్యాయస్థానాల్లో సుదీర్ఘపోరాటాలు సాగడం ఢిల్లీ వాసులకు విరక్తి కలిగించివుంటాయి. సుప్రీంకోర్టు పలుమార్లు జోక్యం చేసుకున్నా, ఇద్దరి మధ్యా హద్దులు గీసినా తెగని ఆ పంచాయితీ చూసి డబుల్ ఇంజన్ సర్కార్ పరిష్కారమని అనుకొని ఉంటారు. ఇకపై ఏ సమస్యా ఉండదు. ఎవరి అధికారాలు ఏమిటో ఎవరూ చెప్పనక్కరలేదు, ఒకరిమీద ఒకరు దుమ్మెత్తిపోసుకోవడాలు ఉండవు. ఎవరిమాట వినాలో, ఎవరి ఆదేశాలు బేఖాతరు చేయాలో తెలియని గందరగోళస్థితి అధికారులకు సైతం ఉండదు. పాలనకూ, ప్రభుత్వానికి సంబంధించి కిందనుంచి పై వరకూ సమస్త వ్యవస్థలూ బీజేపీ చేతుల్లోకి వచ్చేసినందున ఏలుబడి సవ్యంగా, నల్లేరుమీద నడకవుతుందని ఆశించాలి. అధిష్ఠానం ఆశీస్సులు దండిగా ఉన్న కొత్త ముఖ్యమంత్రి వారి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటూ రాజ్యం చేయవచ్చు. తమపార్టీ ప్రభుత్వాలే ఉన్న హర్యానా, యూపీల సహాయసహకారాలను పొందవచ్చు. కేజ్రీవాల్‌ను కూల్చడం ఇప్పుడు కాకుంటే ఇప్పట్లో కాదన్నరీతిలో బీజేపీ ఎన్నికల యుద్ధం చేసింది. ఆయనను అవినీతిపరుడిగా చిత్రించేందుకు వ్యవస్థలన్నింటినీ దింపి, జైలుకు సైతం పంపింది. మోదీ పరిభాషలో చెప్పాలంటే మిగతా పార్టీలకంటే ఎక్కువగా రేవడీలను ప్రకటించి, రెండున్నర దశాబ్దాల తరువాత రాజ్యాన్ని గెలుచుకుంది. ఆప్ ఆరంభించిన పథకాలన్నింటినీ ఏ లోటుపాట్లు లేకుండా కొనసాగించడంతో పాటు, భారీ నగదు బదిలీలతో సహా, అన్ని ఎన్నికల హామీలను అమలు చేయడం కొత్త ప్రభుత్వం విధి. వాయు, జల కాలుష్యాలతోనూ, ట్రాఫిక్ సమస్యలతోనూ సతమతమవుతున్న ఢిల్లీవాసులను నిర్దిష్టమైన ప్రణాళికలతో ఒడ్డునపడవేయడం కొత్తప్రభుత్వం విధి. సభలో మూడింట రెండువంతుల సంఖ్యాబలం ఉన్న కొత్తముఖ్యమంత్రి ఢిల్లీని ఎక్కడికో తీసుకుపోతాననీ, ఏదేదో చేసేస్తాననీ చెప్పడం వల్ల ప్రయోజనం లేదు. వీధిపోరాటాల్లో ఆరితేరిన ఆప్ ప్రభుత్వాన్ని కనిబెడుతూనే ఉంటుందని, ప్రశ్నిస్తూనే ఉంటుందని

# ఖైదీలపై ఇంత వివక్షా!

జైలుశిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు శిక్షనుంచి మినహాయింపు (రెమిషన్) ఇవ్వడానికి సంబంధించిన విధానం ఉన్నప్పుడు దాన్ని అమలు చేయటం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతనీ, ఖైదీలు అడగటం లేదు గనుక ఆ మినహాయింపుపై ఆలోచించాల్సిన అవసరం లేదని భావించటం సరికాదనీ సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం ఇచ్చిన తీర్పు కీలకమైనది. ఒక చట్టం రూపొందటం వెనక ఎంతో కృషి ఉంటుంది. దాని అవసరాన్ని గుర్తించటం తొలి మెట్టయితే ఆ తర్వాత జరిగే ప్రక్రియ ఎంతో సుదీర్ఘమైనది. తొలుత చట్టం పూర్వరూపమైన బిల్లు ముసాయిదా రూపురేఖలపైనా, ఆ తర్వాత దాన్లో ఉండాల్సిన నిబంధనలపైనా, పరిహరించవలసినవాటిపైనా లోతైన చర్చలుంటాయి. చట్ట సభలోనూ, పౌర సమాజంలోనూ దాని మంచిచెడ్డలపై నిశిత పరిశీలన ఉంటుంది. తీరా చట్టం అయ్యాక ప్రభుత్వాలు దాన్ని నిర్లక్ష్యం చేస్తే ఈ కృషి మొత్తం వృథా అవుతుంది. కొన్ని ప్రభుత్వాల ధోరణి మరీ అన్యాయం. ఖైదీల శిక్ష మినహాయింపుపై వాటికంటూ విధానమే ఉండదు. ఆ బాపతు రాష్ట్రాలకు కూడా సుప్రీంకోర్టు చురకలంటించింది. ఇంతవరకూ శిక్ష మినహాయింపుపై విధానం లేని రాష్ట్రాలు రెండు నెలల్లో ఆ పని చేయాలనీ, అది వాటి బాధ్యతనీ ధర్మాసనం తేల్చిచెప్పింది. ఖైదీలు అడగలేదన్న సాకు చెల్లదన్నది తీర్పు సారాంశం. నిన్న మొన్నటివరకూ నూటయాభైయ్యేళ్ల నాటి నేర శిక్షాస్మృతి(సీఆర్‌పీసీ) ఉండేది. దానిస్థానంలో నిరుడు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) అమల్లోకొచ్చింది. సీఆర్‌పీసీ లోని చాలా నిబంధనలు బీఎన్ఎస్ఎస్‌లోకి కూడా వచ్చాయి. కాకపోతే ఆ సెక్షన్ల క్రమసంఖ్యలు మారాయి. ఖైదీలకు శిక్షాకాలం నుంచి మినహాయింపునిచ్చేందుకు, ఆ శిక్షను తాత్కాలికంగా నిలిపి వుంచేందుకూ ప్రభుత్వానికి సీఆర్‌పీసీలోని సెక్షన్ 432 అధికారం ఇవ్వగా... బీఎన్ఎస్ఎస్‌లోని 473వ సెక్షన్ ఆ పని చేస్తోంది. చట్టం ఇంత స్పష్టంగావున్నా రాష్ట్ర ప్రభుత్వాలు దానిపై శ్రద్ధ పెట్టడం లేదు. ఈ సెక్షన్లకు అనుగుణంగా విధాన రూపకల్పన చేసిన ప్రభుత్వాలూ, అసలు దాని జోలికేపోని ప్రభుత్వాలూ కూడా శిక్ష మినహాయింపు ఇవ్వొచ్చన్న సంగతే తెలియనట్టు వ్యవహరిస్తున్నాయి. జైళ్లంటే చాలామందికి చిన్నచూపు ఉంటుంది. అక్కడ నిర్బంధంలో ఉన్నవారంతా ఏదో తప్పు చేసేవుంటారన్న భావనలోనే చాలామంది ఉంటారు. జైళ్లలో ఉన్నవారంతా నేరస్తులు కాదు. నేరం రుజువై శిక్ష అనుభవిస్తున్నవారిలో కూడా చాలామందికి జరిగిన నేరంతో నిజంగా ప్రమేయం లేకపోవచ్చు. సకాలంలో తగిన న్యాయసహాయం అందకపోవటం వల్ల కావొచ్చు... ఆర్థిక స్తోమత లేకపోవటంవల్ల కావొచ్చు వారు ఈ ఉచ్చులో చిక్కుకుని ఉండొచ్చు. పలుకుబడి ఉన్నవారు తమ నేరాన్ని వేరేవారిపైకి నెట్టి వారు జైలుకు పోయేలా



చేసిన సందర్భాలూ అప్పుడప్పుడు బయట పడు తుంటాయి. ఒకవేళ నిజంగా నేరంతో ప్రమేయం ఉన్న వ్యక్తికి సైతం అతడి హక్కులన్నీ హరించుకు పోవు. శిక్ష కారణంగా కొన్ని హక్కులు తాత్కాలికంగా నిలిచిపోతాయి. శిక్ష మినహాయింపు అర్హత పొందిన ఖైదీలకు ఆ వెసులుబాటును కల్పించకపోవటం అంటే ప్రభుత్వాలు వివక్ష ప్రదర్శించటమే, ఏకపక్షంగా వ్యవహరించటమే అవుతుంది. చట్టం ముందు పౌరులందరూ సమానులేనని, ఎవరి పట్లా వివక్ష ప్రదర్శించరాదని ప్రాథమిక హక్కుల్ని ప్రసాదించే రాజ్యాంగంలోని 14వ అధికరణ స్పష్టం చేస్తోంది. శిక్షలో మినహాయింపునకు అర్హత పొందినవారికి దాన్ని నిరాకరించటం అంటే ఈ అధికరణాన్ని ఉల్లంఘించటమే అవుతుంది. శిక్షకాలంలో మినహాయింపునివ్వటం కూడా విచక్షణా రహితంగా ఉండకూడదు. శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి నేర స్వభావంలో మార్పు వచ్చిందో లేదో గమ నించటం, సమాజంలో సాధారణ మనిషిగా జీవించ గలుగుతాడా అని చూడటం జైలు అధికారుల బాధ్యత. వారినుంచి నివేదికలు తెప్పించుకుంటూ తగిన నిర్ణయానికి రావాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానికుంటుంది. ఈ తీర్పులో సుప్రీంకోర్టు మరో కీలకమైన అంశాన్ని గుర్తుచేసింది. శిక్ష మినహాయింపునకు రూపొందించే నిబంధనలు ఖైదీలు వినియోగించుకోవటం అసాధ్యమైన రీతిలో కఠినంగా ఉండరాదని... అవి అస్పష్టంగా కూడా ఉండకూడదని సూచించింది. ఒకవేళ మినహాయింపునకు అర్హత లేనట్టయితే అందుకు గల కారణాలేమిటో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీకి జైలు అధికారులు వివరించాల్సి వుంటుంది. అదే సమయంలో తన అనర్హతకు చూపిన కారణాలను సవాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని ఖైదీకి చెప్పాల్సిన బాధ్యత కూడా వారిదే. ఒకవేళ బయటి కెళ్లాక ఖైదీ ప్రవర్తన సమాజానికి హాని కలిగే రీతిలో ఉన్నదని భావిస్తే శిక్ష మినహాయింపును రద్దు చేసే అధికారం ప్రభుత్వానికుంటుంది. అందుకుగల కారణాలను ఆ ఖైదీకి వివరించాలి. చట్టాలు చేయగానే సరికాదు. వాటిని వినియోగించటానికి అవసరమైన విధానాలను కూడా రూపొందించాలి. చిత్తశుద్ధితో వాటిని అనుసరించాలి. ఆచరణకు అనువైన విధానం లేనట్టయితే చట్టాల ఉద్దేశమే నీరుగారుతుంది. 2022 నాటి నేషనల్ క్రైం రికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశంలోని 1,300కు పైగా జైళ్లలో 5,73,200 మంది ఖైదీలున్నారు. ఈ జైళ్లలో వాస్తవానికి 4,36,266 మందికి సరిపడా వసతులు మాత్రమే ఉన్నాయి. జైళ్లు ఇలా కిక్కిరిసి ఉండటంవల్ల అవి సకల రుగ్మతలకూ నిలయాలవుతున్నాయి. నిస్సహాయుల పాలిట నరకాలవుతున్నాయి. చాలీచాలని సిబ్బందితో పర్యవేక్షణ అసాధ్యమై నిజంగా నేరం చేసినవారిని సంస్కరించటం మాట అటుంచి, అకారణంగా జైలుపాలైనవారు సైతం నేరగాళ్లుగా మారే ప్రమాదం పొంచివుంటోంది. తాజా తీర్పు ప్రభుత్వాల మొద్దునిద్ర వదిలించాలి.

# ఉదారతకు ట్రంప్ వీడ్కోలు!

రెండోసారి అమెరికా అధ్యక్ష పీఠం ఎక్కింది మొదలు వ్యవస్థల్ని ఎడాపెడా తొక్కుకుంటూ పోతున్న డోనాల్డ్ ట్రంప్ దృష్టి ప్రపంచ దేశాలకు ఉదారంగా సాయం అందించే అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యూఎస్ ఎయిడ్)పై పడింది. గత నెల 27నే ఆ సంస్థ కార్యకలాపాలను నిలిపేస్తూ ఆయన ఉత్తర్వులిచ్చారు. దాన్నుంచి విడుదలయ్యే నిధుల గురించి సమీక్షించి ఆ పంపిణీని 'మరింత సమర్థంగా', తమ విదేశాంగ విధానానికి అనుగుణంగా వుండేలా రూపుదిద్దుతామని ఆ సందర్భంగా ప్రకటించారు. ఇప్పుడు దాని తాలూకు సెగలూ పొగలూ మన దేశాన్ని కూడా తాకాయి. ఆ సంస్థ నుంచి లబ్ధి పొందింది 'మీరంటే మీర'ని బీజేపీ, కాంగ్రెస్‌లు వాదులాడుకుంటున్నాయి. సామాజిక మాధ్యమాల్లో గాలించి గత చరిత్ర తవ్వి పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. వెనకా ముందూ చూడకుండా చొరవగా దూసుకెళ్లే బీజేపీయే ఈ వాగ్యుద్ధానికి అంకు రార్పణ చేసింది. కాంగ్రెస్, మరికొన్ని పౌర సమాజ సంస్థలూ యూఎస్ ఎయిడ్ నుంచి దండిగా నిధులు పొందాయన్నది బీజేపీ ఆరోపణల సారాంశం. పనిలో పనిగా ప్రపంచ కుబేరుడు జార్జి సోరోస్‌తో కాంగ్రెస్‌కున్న సంబంధాలు మరోసారి ప్రస్తావనకొచ్చాయి. జార్జి సోరోస్‌కు చెందిన ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ నుంచి యూఎస్ ఎయిడ్‌కు ప్రధానంగా నిధులు వస్తాయి గనుక దాన్నుంచి నిధులందుకున్నవారంతా మచ్చపడినవారేనని బీజేపీ అభియోగం. కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మరో అడుగు ముందుకేసి యూఎస్ ఎయిడ్ నిధులతోనే ప్రభుత్వంపై అసంతృప్తిని పెంచే నిరసనోద్యమాలు దేశంలో గత కొన్నేళ్లుగా నడుస్తున్నాయని తేల్చారు. దేశద్రోహులు అనే మాటైతే వాడలేదుగానీ... ఆ చట్రంలో ఇమిడే కార్యకలాపాలన్నిటినీ పరోక్షంగా కాంగ్రెస్‌కూ, ఇతర సంస్థలకూ అంటగడుతూ ఏకరువు పెట్టారు. అటు కాంగ్రెస్ ఊరుకోలేదు. కేంద్రమంత్రి స్మృతీ ఇరానీ ఒకప్పుడు యూఎస్ ఎయిడ్ రాయబారిగా పనిచేయటం, నీతి ఆయోగ్, స్వచ్ఛభారత్ వంటి సంస్థలకు నిధులు రావటం వగైరాలను ప్రస్తావించింది. వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యా లయం వెబ్‌సైట్ సమాచారం ప్రకారం యూఎస్ ఎయిడ్ మన ప్రాథమిక విద్య, ఉపాధ్యాయ శిక్షణ, వ్యవసాయం, తాగునీరు, ఇంధనం వగైరాలకు సాయపడుతున్నది. ఇదంతా చూస్తుంటే 'గొంగట్లో తింటూ వెంట్రుకలు ఏర దం' నానుడి గుర్తుకొస్తుంది. 1961లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనడీ ఏలుబడిలో ప్రారంభమైన ఈ సంస్థనుంచి నిధులందుకున్న పార్టీలూ, స్వచ్ఛంద సంస్థలూ కొల్లలుగా ఉన్నాయని భావించవచ్చు. ప్రభుత్వ కార్యక్రమా లకు కూడా అది సాయపడింది. అమెరికా తన బడ్జెట్‌లో ఒక శాతాన్ని అంతర్జాతీయ సాయానికి కేటాయిస్తున్నది. ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం ప్రపంచంలో అత్యధిక మానవతా సాయాన్ని అందించే ఏకైక దేశం అమెరికాయే. అంతర్జాతీయంగా నిరుడు వివిధ దేశాలకు అందిన



సాయంలో అమెరికా వాటా 40 శాతం. 2025 ఆర్థిక సంవత్సరానికి యూఎస్ ఎయిడ్ ద్వారా 5,840 కోట్ల డాలర్లు వ్యయం కావొచ్చన్న అంచనా ఉంది. ట్రంప్ ప్రస్తుతం దాన్ని నిలుపుదల చేశారు గనుక ఇందులో ఎంత మొత్తానికి కత్తెరపడుతుందో అంచనా వేయటం కష్టం. మనకైతే ఇకపై రాక పోవచ్చు. ఎందుకంటే ట్రంప్ ఉద్దేశంలో భారత్ సంపన్న దేశం. 2021 నుంచి నిరుడు డిసెంబర్ వరకూ మన దేశానికి 2 కోట్ల డాలర్లు కేటాయించగా అందులో కోటీ 25 లక్షల డాలర్లు అందించి నట్టు లెక్కలున్నాయి. ఇదంతా 'ప్రజాతంత్ర భాగస్వామ్యం', పౌర సమాజం కోసం అని యూఎస్ ఎయిడ్ అంటున్నది. ఇందులో 55 లక్షల డాలర్లు నిరుడు జరిగిన ఎన్నికల్లో పెద్దయెత్తున వోటర్లు పాల్గొనేలా చూడటానికి అందించారు. ఏ సంస్థ ఎంత పొందిందన్న వివరాలు మాత్రం లేవు. దక్షిణ అమెరికాలో అమెజాన్ అడవుల రక్షణ, ఆఫ్రికాలో వ్యాధులు అరికట్టడానికి, ఆడపిల్లల విద్యకు, ఉచిత మధ్యాహ్న భోజనానికి సాయం చేయగా... రష్యా ఇరుగు పొరుగు దేశాల్లో దాని ప్రభావం తగ్గించటానికి, యుద్ధక్షేత్రమైన సిరియాలో ఆస్పత్రుల కోసం, ఉగాండాలో అట్టడుగు తెగల అభ్యున్నతికి, కంబోడియాలో మందు పాతరల తొలగింపునకు, బంగ్లాలో పౌరసమాజం కోసం... ఇలా భిన్నమైన పథకాలకూ, కార్యక్రమాలకూ అమెరికా తోడ్పడుతోంది. అసలు ఎవరైనా ఎందుకు సాయం చేస్తారు? వ్యక్తుల వరకూ చూస్తే తమ ఎదుగుదలకు కారణమైన సమాజానికి తిరిగి ఏదో ఇవ్వాలన్న కృతజ్ఞతా భావన కారణం కావొచ్చు. కానీ ఏ ఉద్దేశమూ లేకుండా అయాచితంగా ఖండాంతరాల్లోని సంపన్న దేశాలు వేరే దేశాలకు ఎందుకు తోడ్పాటునిస్తున్నాయి? చరిత్ర తిరగేస్తే దీని వెనకున్న మతలబు అర్థమవుతుంది. అప్పట్లో సోవియెట్ యూనియన్ ప్రభావం నుంచి ప్రపంచాన్ని 'రక్షించే' బాధ్యత తన భుజస్కంధాలపై వేసుకుని అమెరికా ఈ సాయం మొద లెట్టింది. అటు సోవియెట్ సైతం ఆ పనే చేసేది. ప్రపంచం దాదాపు రెండు శిబిరాలుగా చీలిన ఆ కాలంలో అమెరికా, సోవియెట్‌లకు ఈ ఉదారత ఎందుకంటిందో సులభంగానే గ్రహించవచ్చు. సాధారణ ప్రజానీకంలో తమపట్ల అనుకూల భావన కలిగితే అవతలివారిని సగం జయించినట్టేనని ఆ రెండు దేశాలూ భావించేవి. ప్రపంచ దేశాలన్నీ ప్రత్యర్థులుగా కనబడుతున్న వర్తమానంలో అమెరికాకు ఉదారత అవసరం ఏముంది? 'నేను ఆదేశించింది పాటించటమే తప్ప నాతో తర్కానికి దిగొద్ద'ని ట్రంప్ స్వయంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మనదేశం ఈ సాయాన్ని ముందే తిరస్కరించి ఉంటే ఎంతో హుందాగా ఉండేది. కానీ ఇవ్వబోమని అమర్యాదకరంగా చెప్పించుకోవటం ఆత్మాభిమానం గల భారతీయులందరికీ చివుక్కుమనిపించే సంగతి. పాలకులు గ్రహిస్తారా?

# జనం ప్రాణాలంటే విలువేది?

వెల్లువలా వచ్చిపడుతున్న ప్రయాణికులు, రివాజు తప్పకుండా ఆలస్యంగా వచ్చిపోయే రైళ్లు, ఉన్న గందరగోళాన్ని ఒకింత పెంచే అనౌన్స్‌మెంట్లు, ఏమూలకూ సరిపోని మౌలిక సదుపాయాలు... ఇవన్నీ ఏకమై 45 నిమిషాలపాటు ఏకధాటిగా సృష్టించిన తీవ్ర గందరగోళ స్థితి శనివారం రాత్రి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాటకు దారితీసి 18 మంది ప్రాణాలను బలి తీసుకుంది. ఈ మరణాలకు సంతాపం ప్రకటించటం, బాధిత కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేయటం సరే... జరిగిన ఘోర ఉదంతానికి నైతిక బాధ్యత వహించాల్సిందెవరు? ఇలాంటివి పునరావృత్తం కానీయ బోమని చెప్పేదెవరు? మన దేశంలో ఎప్పుడు జనసమ్మర్దం అధికంగా ఉంటుందో, ఏ చర్యలు అవసరమో అధికార యంత్రాంగానికి తెలియక కాదు. అందుకు సంబంధించి ఇప్పటికే బోలెడు చేదు అనుభవాలున్నాయి. కానీ ఎన్ని జరుగుతున్నా గుణపాఠం నేర్వని మనస్తత్వమే ఈ విషాద ఘటనకు దారితీసింది. కుంభమేళా జరుగుతున్న ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట చోటు చేసుకుని 30 మంది ప్రాణాలు బలై పక్షం రోజులు కాలేదు. అదే ప్రయాగ్‌రాజ్‌కు బయల్దేరిన భక్తులకు ఢిల్లీ రైల్వే స్టేషనే ఈసారి మృత్యుఘంటిక మోగించిందంటే నేరం ఎవరిదనుకోవాలి? తొక్కిసలాట జరిగిన అజ్మీరీ గేట్ టెర్మినల్ గురించి ఉత్తరాదిలో పనిచేసే రైల్వే ఉన్నతాధికారులకూ, ప్రత్యేకించి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ అధికారులకూ తెలియంది కాదు. సాధారణ దినాల్లో సైతం ఆ టెర్మినల్ కిక్కిరిసివుంటుంది. ఢిల్లీ మెట్రో రైల్‌ను నేరుగా అనుసంధానం చేసే ప్రాంతమది. పైపెచ్చు వాహనాల పార్కింగ్‌కు అనువైనది. యూపీ మీదుగా వెళ్లాల్సిన రైళ్లు ఆగే అయిదు ప్లాట్ ఫాంలు అజ్మీరీ గేట్ టెర్మినల్ ప్రాంతంలోనే ఉన్నాయి. దానికితోడు ఇప్పుడు కుంభమేళా సంరంభం కొనసాగుతోంది. తగిన ప్రణాళిక రూపొందించుకుని, అదనపు జాగ్రత్తలు తీసుకోవడా నికి ఈ కారణాలు చాలవా? సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటలలోపు బయల్దేరే రైళ్లను అందు కోవటానికి వచ్చే జనరల్ కంపార్ట్‌మెంట్ ప్రయాణికులకు అక్కడ రోజూ 7,000 టిక్కెట్లు విక్రయి స్తారు. కానీ శనివారం రోజు కేవలం రెండు గంటల వ్యవధిలో అదనంగా మరో 2,600 మందికి టిక్కెట్లు విక్రయించారు. అంటే రిజర్వేషన్‌లేని ప్రయాణికుల సంఖ్య దాదాపు పదివేలు! ఇంత మంది టికెట్ల తనిఖీ అసాధ్యం. కనుక టికెట్ లేకుండా ప్రయాణించేవారు ఇంతకు మూడు నాలుగు రెట్లు అధికంగా ఉంటారని ఒక అంచనా. అందుబాటులో ఉన్న బోగీలెన్నో, జారీ చేయాల్సిన టికెట్లెన్నో కనీస అంచనాకు రాకపోవటం... అవసరమైన పోలీసు బలగాలను సమకూర్చుకోవాలన్న స్పృహ లోపించటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఘటన జరిగినప్పుడు ఆ ప్రాంతంలో 20 మంది పోలీసులు మాత్రమే ఉన్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. వారు సైతం ఈ తొక్కిస లాట సమయంలో 'బతుకుజీవుడా' అనుకుంటూ పక్కకుపోయారు. పర్యవసానంగా 'రక్షించండి...' అంటూ ఆర్తనాదాలు చేస్తున్నవారి కోసం పోర్టర్లే రంగప్రవేశం చేయాల్సి వచ్చింది. వారే గనుక ఆపద్బాంధవుల్లా రాకపోతే మరింతమంది మృత్యువాత పడేవారు. కుంభమేళా సందర్భంగా డిమాండ్ ఎక్కువుంది గనుక ఉన్న రైళ్లను సమయానికి నడిపుంటే ఇంత జనసమ్మర్దం ఉండేది కాదు. ఎంతో జాప్యం జరిగి ఒకదాని వెనక మరొకటిగా వరసపెట్టి మూడు రైళ్లుండటం వల్ల 14, 15 నంబర్ ప్లాట్‌ఫాంలపై వేలాదిమంది పడిగాపులు పడుతున్నప్పుడే ప్రయాగ్‌రాజ్ వెళ్లే ప్రత్యేక రైలుపై వెలువడిన అనౌన్స్‌మెంట్ తీవ్ర గందరగోళానికి దారితీసి తొక్కిసలాట జరగిందంటున్నారు. మన దేశం వరకూ చూస్తే తొక్కిసలాటల్లో దాదాపు 80 శాతం మతపరమైన పవిత్ర దినాల్లో, తీర్థయాత్రల్లో ఎక్కువగా జరుగుతున్నట్టు 2013లో ఒక అధ్యయనం తేల్చిచెప్పింది. భారీగా వచ్చి పడే ప్రజానీకాన్ని నియంత్రించటానికి జాతీయ విపత్తు నివారణ ప్రాధికార సంస్థ ఆ ఏడాదే సవివరమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఇప్పుడు సాంకేతికత మరింత విస్తరించి సీసీ కెమెరాలు, డ్రోన్‌ల వంటివి అందుబాటులోకొచ్చాయి. వీటి సాయంతో ఎప్పటికప్పుడు కంప్యూటర్ మానిటర్ లలో పర్యవేక్షిస్తూ అవసరమైన చోటకు బలగాలను తరలించటానికి, చర్యలు తీసుకోవటానికి పుష్కలంగా అవకాశాలున్నాయి. ఎక్కడో మారుమూల అడవుల్లో నక్సలైట్లను అణచడానికి వినియోగి స్తున్నామంటున్న సాంకేతికత దేశ రాజధాని నగరంలో కొలువుదీరిన రైల్వే స్టేషన్‌లో ఎందుకు ఆచూకీ లేకపోయిందో పాలకులు చెప్పగలరా? విషాదం చోటుచేసుకున్నప్పుడల్లా దాన్ని తక్కువ చేసి చూపటానికి, అంతా నియంత్రణలో ఉందని చెప్పటానికి పాలకులు తెగ తాపత్రయపడుతుంటారు. 2015లో రాజమండ్రిలో తన కళ్ల ముందే పుష్కరాల్లో 29మంది భక్తులు ప్రాణాలు కోల్పోతే చంద్రబాబు ఎంతటి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారో ఎవరూ మరిచిపోరు. మొన్నటికి మొన్న తిరుపతి తొక్కిసలాట జరిగినప్పుడూ ఆయనది అదే వైఖరి. ఇప్పుడు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ ఉదంతంలోనూ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ట్వీట్‌ల ప్రహసనం సైతం అలాగే వుంది. శ్రావణబెళగొళ, స్వర్ణాలయం వంటి చోట్ల ఇంతకు మించి ఎన్నో రెట్లు అధికంగా భక్తులు తరలివస్తారు. కానీ ఎప్పుడూ ఎలాంటి అపశ్రుతులూ చోటు చేసుకో లేదు. ఇందుకు వారు అనుసరిస్తున్న నియంత్రణ చర్యలేమిటో అధ్యయనం చేయాలన్న స్పృహ కూడా ఎవరికీ ఉన్నట్టు లేదు. ఈ విషాదం చెప్పే గుణపాఠాన్ని గ్రహించకపోతే, తప్పు తమది కానట్టు ప్రవర్తిస్తే మళ్లీ మళ్లీ ఇలాంటివే చోటు చేసుకుంటాయి. కమిటీలు, విచారణల తంతు సరే... నిర్దిష్టంగా తాము



# రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు సత్వరం పూర్తి చేయాలి

**ఫుట్ ఓవరబ్రిడ్జ్ పొడిగించాలి వందే భారత్ తో పాటు మరిన్ని రైళ్లు నిలుపు చేయాలి**

**గూడ్స్ షెడ్డు అభివృద్ధి పనులు చేపట్టాలి**

బిజెపి నేతలు విజ్ఞప్తి **అక్షర విజేత:** పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) అమృత్ భారత్ లో భాగంగా చేపట్టిన తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు సత్వరం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు నడిబొడ్డున ఉన్న ప్రముఖ వాణిజ్య, విద్యా కేంద్రమైన తాడేపల్లిగూడెం తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఉపయోగపడేలా వందే భారత్ సూపర్ ఫాస్ట్, మరిన్ని ముఖ్యమైన రైళ్ళను నిలిపు చేయాలని, టూ టౌన్ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఫుట్ ఓవర్ బ్రిడ్జిని పొడిగించి గూడ్స్ షెడ్ వైపు అదనపు బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు విజయవాడ డివిజనల్ రైల్వే అధికారులకువిజ్ఞప్తి చేశారు. బుధవారం గూడెం రైల్వే స్టేషన్ లో అమృత్ సంవాద్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన అభివృద్ధి కమిటీ సమావేశానికి విజయవాడ రైల్వే డివిజనల్ సహాయ ఫైనాన్షియల్ అధికారి జహంగీర్ భాష మాట్లాడుతూ సుమారు 28 కోట్ల రూపాయలతో అమృతభారత్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన స్టేషన్ అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. త్వరలో పనులను పూర్తి చేసేందుకు కృషి జరుగుతుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ జాతీయ సాంకేతిక విద్యా సంస్థ తోపాటు అనేక విద్యాసంస్థలు ఉన్న తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ లో వందే భారత్ తో పాటు వివిధ రాష్ట్రాలను కలిపే ముఖ్యమైన సూపర్ ఫాస్ట్ రైళ్లను నిలిపు చేయవలసిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. అరుణాచలం వంటి పుణ్యక్షేత్రాలకు ఈ ప్రాంతం నుంచి అధిక




సంఖ్యలో భక్తులు ప్రయాణిస్తుంటారని, దీని దృష్టిలో పెట్టుకొని అరుణాచలం రైల్లోనూ ఇక్కడ నిలిపి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అశ్విని వైష్ణవుల ముందు చూపుతో దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమైన రైల్వే స్టేషన్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ప్రముఖ వాణిజ్య విద్యా కేంద్రమైన తాడేపల్లిగూడెం ప్రాంత ప్రాధాన్యతను గుర్తించి గూడెం రైల్వేస్టేషన్లో వందే భారత్ తో పాటు వివిధ రాష్ట్రాలను కలిపే ముఖ్యమైన సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైళ్ళను నిలుపు చేయాలని కోరారు. స్టేషన్ అభివృద్ధి పనులు 2023 డిసెంబర్లో ప్రారంభించినా ఎప్పటికీ పూర్తి కాలేదని అన్నారు. టూ టౌన్ ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ప్రస్తుతం నిర్మిస్తున్న బ్రిడ్జిని పొడిగించి వారికి అందుబాటులో తేవాలని కోరారు. నాలుగో ప్లాట్ఫారం గుడ్ షెడ్ వైపు అదనపు టికెట్ బుకింగ్ కౌంటర్ ను ఏర్పాటు చేయాలని, అత్యధిక ఆదాయాన్ని చేకూరుస్తున్న గూడెం రైల్వే గుడ్ షెడ్ లో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గూడ్స్ షెడ్ అభివృద్ధి కోసం 8 కోట్ల రూపాయలను కేటాయించినట్లు కేంద్రమంత్రిభూపతి రాజు శ్రీనివాసవర్మ ఇక్కడే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే రైల్వే అధికారుల మాటల్లో గుడ్ షెడ్ అభివృద్ధి ప్రస్తావన రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడ హమాలీలకు విశ్రాంతి గదులు గాని, తాగునీటి సౌకర్యం గాని లేవని, వాహనాలు పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి గుడ్ షెడ్ లో సౌకర్యాలు మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులకు ఐడి కార్డులను జారీ చేయాలని సూచించారు. దీనిపై డివిజనల్ రైల్వే డివిజనల్ అసిస్టెంట్ ఎఫ్ఎం జహంగీర్ భాష స్పందిస్తూ గూడ్స్ షెడ్ అభివృద్ధికి ఇప్పటికే అంచనాలను రూపొందించడం జరిగిందన్నారు. త్వరలో టెండర్లు పిలవడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి కమిటీ సభ్యులకు త్వరలో ఐడి కార్డులు అందజేస్తామన్నారు. గుడ్ షెడ్ వర్కర్స్ నాయకులు చిర్ల పుల్లారెడ్డి మాట్లాడుతూ గూడెం గూడెం రైల్వే గుడ్ నిరంతరం ఎంతో రద్దీగా ఉంటుందని ఇక్కడ కార్మికులు అవిశ్రాంతంగా పనిచేస్తుంటారని తెలిపారు. జెడ్ ఆర్ యు సి సభ్యులు రవి అగర్వాల్ మాట్లాడుతూ గూడెం రైల్వేస్టేషన్లో కల్పించాల్సిన అదనపు సదుపాయాలు, నిలుపు చేయాల్సిన సూపర్ ఫాస్ట్ రైళ్లు వివరాలను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపిపట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను, నాయకులు ముప్పిడి సురేష్ రెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యులు వి ఆర్ వి ఎల్ నారాయణ, ఎన్నేటి వెంకటలక్ష్మి, మారిశెట్టి నరసింహమూర్తి, బిజెపి నాయకులు రామగాని సత్యనారాయణ, చిట్యాల రాంబాబు, తుమరాడ చిన్నా, కంచెర్ల రాజా, ఆరాధ్యుల అంజి పాల్గొన్నారు.

# పెరగనున్న క్యాబ్ చార్జీలు.. వినియోగదారులపై అదనపు భారం

ఈ మార్గదర్శకాలను మూడు నెలల్లోపు అమలు చేయాలని మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సూచించింది. కస్టమర్లపై అదనపు భారం పడకుండా, పోటీని తగ్గించకుండా సహేతుకమైన ఛార్జీలను నిర్ధారించడం దీని ఉద్దేశ్యం. ఇది కాకుండా డ్రైవర్ బుకింగ్‌ను అంగీకరించి ఎటువంటి..కాదేది సామాన్యుడి పై ఆర్థిక భారాలకు అనర్హం అన్నట్లు ఉన్నాయి పరిస్థితులు..ఒకప్పుడు విమానాలు..ఆ తరువాత రైళ్లు..ఇప్పుడు క్యాబ్ సర్వీసులు ఎంటా అనుకుంటున్నారా అదే డైనమిక్ ప్రైసింగ్.. యస్ ఇప్పుడు క్యాబ్ సర్వీసులకు డైనమిక్ ప్రైసింగ్ అమలులోకి వచ్చింది.. ఓలా,ఉబర్, రాపిడో సర్వీసులు పీక్ అవర్స్ లో రెట్టింపు ఛార్జీలు వేసేందుకు కేంద్ర రవాణా శాఖ అనుమతినిచ్చింది. దీంతో క్యాబ్ వినియోగదారులకు రవాణా ఛార్జీలు మరింత పెరగనున్నాయి%ొా%ఇప్పటి వరకు విమానాలు,రైళ్ల కే పరిమితమైన డైనమిక్ ప్రైసింగ్ క్యాబ్ సర్వీసులకు అమలులోకి వచ్చింది..కనీస ధరకు అదనంగా రెండు రెట్లు ఛార్జీలు వసూలు చేసుకునేందుకు ఓలా , ఉబర్ , ర్యాపిడో క్యాబ్ సంస్థలకు కేంద్రం అనుమతి ఇచ్చింది%ొా%ఈ నెల నుంచి ఇది అమలులోకి వచ్చింది.ఇది కూడా చదవండి: %ఎఅతీఖశ్రీ ఎఱనవశీ%: అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి.. రీల్స్ చేద్దామని వెళ్తే.. చివరికి జరిగిందిదే2025 మోటార్ వెహికల్ ఎగ్రిగేటర్ గైడ్‌లైన్స్‌ను మార్చిన భారత ప్రభుత్వం నూతన రవాణా విధానం ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో గరిష్ట సర్జ్ ప్రైసింగ్ మునుపటి 1.5 రెట్ల నుండి 2 రెట్లకు పెంచింది..ఇది పీక్ గంటల్లో ఎక్కువ డిమాండ్ ఉన్నప్పుడు క్యాబ్



సంస్థలు డైనమిక్ ఫేర్ (రెట్టింపు ఛార్జ్) అమలు చేసేందుకు అనుమతి ఇచ్చింది. అధిక డిమాండ్ ఉన్న సమయాల్లో కస్టమర్లకు వెంటనే క్యాబ్ అందించేందుకు ఇది సహాయపడుతుందని చెబుతున్నారు.ఇవి కూడా చదవండివంట పాత్రలు జిడ్డుగా మారుతున్నాయా? చిటికెలో శుభ్రం చేసే డైనమిక్ ప్రైసింగ్ అంటే ఏమిటి?డైనమిక్ ప్రైసింగ్ అంటే డిమాండ్ మరియు సరఫరా పరిస్థితులను బట్టి ధరలను మార్చే పద్ధతి. ఉదాహరణకు, రాత్రి సమయంలో టాక్సీలకు డిమాండ్ ఎక్కువగా ఉంటే, ధరలు పెరుగుతాయి. ఇది డ్రైవర్లు వినియోగదారులకు అదనపు సేవలు అందించడానికి ప్రోత్సాహకంగా పనిచేస్తుంది. ఈ మార్పు మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయం గల వ్యక్తులకు భారం. ఎందుకంటే పీక్ గంటల్లో ధరలు ఎక్కువగా ఉంటాయి. సామాన్యులకు భారం తప్పదు.

# జీతం కన్నా ముందే లోన్

# ఈఎంఐ తేదీ వచ్చేస్తోందా.. ఇలా చేస్తే నో టెన్షన్

రాకేష్ ఒక కంపెనీలో సూపర్ వైజర్ గా పనిచేస్తున్నాడు. బ్యాంకులో హోమ్ లోన్ తీసుకుని నగరంలో ఒక ఫ్లాట్ కొనుగోలు చేసి, భార్యా పిల్లలతో జీవిస్తున్నాడు. ప్రతి నెలా అతడికి వచ్చే జీతం నుంచి హోమ్ లోన్ ఈఎంఐలు కట్ అవుతున్నాయి. మిగిలిన జీతంతో హాయిగా జీవనం సాగుతోంది. అతడికి ప్రతినెలా ఒకటో తేదీ జీతం పడుతుంది. అందుకునే 3వ తేదీని ఈఎంఐకి గడువుగా పెట్టుకున్నాడు.ఇటీవల కంపెనీలో జరిగిన మార్పుల నేపథ్యంలో జీతం ప్రతి నెలా ఐదో తేదీ జమ చేస్తున్నారు. అంటే జీతం కన్నా ముందుగానే ఈఎంఐ తేదీ వచ్చేస్తోంది. దీంతో డబ్బులు సర్దుబాటు చేయడానికి రాకేష్ తీవ్ర ఇబ్బందులు పడేవాడు. అనంతరం సహోద్యోగుల సలహాతో ఈఎంఐ తేదీని 8వ తేదీకి మార్చుకున్నాడు. ఒక్క రాకేష్ కి మాత్రమే కాదు అందరికీ ఇలాంటి అవకాశం ఉంది. అది ఎలా చేయాలనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.బ్యాంకులో రుణం తీసుకుని ప్రతి నెలా వాయిదాలు కట్టడం ప్రారంభించిన తర్వాత, ఈ వాయిదా తేదీని మార్చుకునే అవకాశం రుణగ్రహీతలకు ఉంది. కానీ దానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి.హెచ్ డీఎఫ్ సీ, ఎస్బీఐ, ఐసీఐసీఐ వంటి బ్యాంకులు ఈఎంఐ తేదీని మార్చుకోవడానికి అనుమతి ఇస్తాయి. అంటే ఈఎంఐ తేదీని రీషెడ్యూల్ చేసుకోవచ్చు. అయితే ఈ అవకాశం రుణకాలంలో ఒక్కసారి మాత్రమే ఉంటుంది.కొందరు డిజిటల్ రుణదాతలు మాత్రం ఇలాంటి మార్పులకు అంగీకరించరు. ఎందుకంటే ఒక్కసారి మీ ఈఎంఐ తేదీని ఫిక్స్ చేశాక, ఆ ప్రాసెస్ లాక్ అయిపోతుంది. మీరు ప్రతినెలా ఆ తేదీన వాయిదా కట్టాల్సిందే.అందరు రుణగ్రహీతలకు ఇలా ఈఎంఐని మార్చుకునే అవకాశం ఉండదు. ఇప్పటికే వాయిదాలను గడువు అనంతరం కట్టి ఉంటే వర్తించదు. మీ లావాదేవీల నిర్వహణ సక్రమంగా ఉంటేనే అంగీకరిస్తారు. లేకపోతే మీ అభ్యర్థన తిరస్కరిస్తారు.ఈఎంఐ తేదీ మార్పునకు సంబంధించి బ్యాంకుల వారీగా కొన్ని నిబంధనలు ఉంటాయి. ప్రాసెసింగ్ ఫీజులు, డాక్యుమెంట్ చార్జీలు వసూలు చేస్తారు. కాబట్టి ముందుగానే వాటిని తనిఖీ




చేసుకోవాలి.ప్రయోజనాలుజీతం పడిత తర్వాత ఈఎంఐ షెడ్యూల్ తేదీ పెట్టుకుంటే రుణగ్రహీతకు మానసిక ప్రశాంతత లభిస్తుంది. తేదీ దాటిపోతుందనే ఒత్తిడి ఉండదు.ఆలస్య రుసుముల బాధ ఉండదు, చెక్కులు బౌన్స్ కావు. జరిమానాలు చెల్లించే అవసరం ఉండదు.క్రెడిట్ స్కోర్ పై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదు. ప్రతి నెలా సమయానికి వాయిదాలు చెల్లిస్తే స్కోర్ ఇంకా మెరుగవుతుంది.మీ బడ్జెట్ ను చక్కగా ప్లాన్ చేసుకోవచ్చు. ఈఎంఐలకు పోను మిగిలిన మొత్తంలో ఇంటిని నడుపుకోవచ్చు.క్రెడిట్ స్కోర్ పెరగడం వల్ల భవిష్యత్తులో తక్కువ వడ్డీకే ఎక్కువ మొత్తంలో రుణం పొందే అవకాశం ఉంటుంది.

# బ్యాంకు ఖాతాదారులకు శుభవార్త చెప్పిన ఆర్‌బీఐ.. కేవైసీ కష్టాలకు చెక్

భారతదేశంలో బ్యాంకింగ్ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో వచ్చిన టెక్నాలజీ మార్పుల వల్ల నగదు లావాదేవీలు సులభం అయ్యాయి. అయితే బ్యాంకుల ఖాతాదారులకు కేవైసీ అప్‌డేట్ అనేది పెద్ద సమస్యగా మారుతుంది. తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేవైసీ కష్టాలకు చెక్ పెట్టేలా కీలక నిర్ణయం తీసుకుంది. కేవైసీ విషయంలో ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా కస్టమర్ వివరాలను అప్‌డేట్ చేసే ప్రాసెస్‌ను మరింత సులభతరం చేసింది. కేవైసీ వివరాలను అప్‌డేట్ చేయాల్సిన ప్రతిసారీ మీ బ్యాంక్ బ్రాంచు సందర్శించాల్సిన అవసరం లేదని పేర్కొంది. కేవైసీ అప్‌డేట్‌కు సహాయం చేయడానికి ఆర్‌బీఐ బిజినెస్ కరస్పాండెంట్లకి అనుమతి ఇచ్చింది. ఈ బీసీల్లో ఎన్‌జీఓలు, స్వయం సహాయక బృందాలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు వంటివి ఉన్నాయి. ఇకపై మీరు సమీపంలోని అధీకృత బీసీను సందర్శించడం ద్వారా మీ కేవైసీ అప్‌డేట్ చేసుకోవచ్చని ఆర్‌బీఐ పేర్కొంది. మీరు కేవలం మీ చిరునామా మాత్రమే మారాలని కోరుకుంటే ఒక సాధారణ స్వీయ ప్రకటన ద్వారా అడ్రస్ అప్‌డేట్ చేసుకోవచ్చని పేర్కొంది. కేవైసీ సమస్యల కారణంగా చాలా మంది ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు లేదా స్కాలర్‌షిప్స్ నుంచి డబ్బు పొందడంలో జాప్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ కొత్త వ్యవస్థ ప్రతి ఒక్కరూ తమ వివరాలను అప్‌డెటెడ్‌గా ఉండేలా చూసుకోవడంతో పాటు మరిన్ని సౌకర్యాలను పొందేలా చేస్తుందని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. బ్యాంకు ఖాతాదారులు దగ్గరల్లోని బీసీలను సందర్శించి కేవైసీ అప్‌డేట్ చేసుకోవచ్చు.




మీ అప్‌డేటెడ్ వివరాలను అందించి బయోమెట్రిక్ ఆధారిత ఈ–కేవైసీ ఉపయోగించి మీ గుర్తింపును ప్రామాణీకరించుకోవచ్చు. సంబంధిత రసీదు తీసుకొని మీ బ్యాంక్ నుండి నిర్ధారణ కోసం వేచి ఉండాలి. అయితే కేవైసీ అప్డేట్ గడువు ముగిసేలోపు మూడు రిమైండర్లను పంపాలని బ్యాంకులను ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఈ రిమైండర్లలో కనీసం ఒకటి భౌతికగా ఉండాలని పేర్కొంది. గడువు తేదీ తర్వాత కూడా బ్యాంకులు ఖాతాదారులకు లేఖలు లేదా సందేశాలతో గుర్తు చేస్తూనే ఉండాలి. గ్రామీణ మరియు సెమీ అర్బన్ ప్రాంతాలలో ప్రత్యేక కేవైసీ అప్‌డేట్ శిబిరాలను నిర్వహించాలని బ్యాంకులకు ఆర్‌బీఐ సూచించింది. పెండింగ్‌లో ఉన్న వివరాలను అప్‌డేట్ చేయడంతో పాటు ఇన్ యాక్టివ్ అకౌంట్స్‌ను తిరిగి యాక్టివేట్ చేయాలని కోరింది. బ్యాంకింగ్ సేవలను క్రమబద్ధీకరించడంలో ఈ–కేవైసీ కీలక పాత్ర పోషిస్తోందని, కాబట్టి ఖాతాదారులు కూడా తమ కేవైసీను అప్‌డేట్ చేసుకోవాలని స్పష్టం చేసింది.

# కూటమి పాలంతోనే అభివృద్ధి సాధ్యం

**జగన్ కు అరాచకాలు అంటే ఇష్టం**

**పెదవడ్లపూడి గ్రామ మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు అన్నే చంద్రశేఖర్**




మంగళగిరి: **అక్షర విజేత:** తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పదంలో దూసుకు పోతోందని పెదవడ్లపూడి గ్రామ మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అన్నే చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం సాయంత్రం మంగళగిరి లోని కార్పొరేషన్ కార్యాలయం వద్ద గల ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అంతా అరాచకమే రాజ్యమేలిందని విమర్శించారు. ఆయనకు అమ్మ అన్నా, అమరావతి అన్నా ఇష్టం వుండదని అన్నారు. జగన్ కు అక్రమాస్తులు అన్నా, ఆస్తులను కూడబెట్టడం అన్నా ఇష్టం అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు సంతోషంతో ధైర్యంగా జీవిస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలైన పెన్షన్ల పంపిణీ, ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు వంటి తదితర సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని తెలిపారు. అమరావతి, విశాఖపట్టణం, తిరుపతి, అనంతపురం నగరాలను కూటమి ప్రభుత్వం సమానంగా అభివృద్ధి చేస్తోందని తెలిపారు. టిడిపి నాయకులు బోయపాటి రమేష్ మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డికి 5 సంవత్సరాలు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు అభివృద్ధిలో వెనక్కు తీసుకు పోయారని, రాష్ట్రం అప్పుల పాలైందని, 5 ఏళ్ళు సైకో పరిపాలన చూసామని, ప్రశ్నిస్తే అరెస్టు చేయించే వారని అన్నారు. కూటమి ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం పార్టీ పెదవడ్లపూడి గ్రామ సీనియర్ నాయకులు అన్నే నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్ లో పార్టనర్ షిప్ సమ్మిట్



విశాఖ బ్యూరో::**అక్షర విజేత:** నవంబర్ 14 , 15 తేదీలలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే పార్టనర్ షిప్ సమ్మిట్ ఏర్పాట్లను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, తీసుకోవలసిన చర్యలు, చేపట్ట వలసిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు,అదేవిధంగా కేంద్ర మంత్రులు , రాష్ట్ర మంత్రులు సమ్మిట్ లో పాల్గొనేందుకు వచ్చే మార్గాలను, డెలిగేట్స్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొనేందుకు వచ్చే వారికి చేపట్టవలసిన ఏర్పాట్లను,వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లపై అధికారులతో చర్చించి పలు సూచనలు జారీ చేశారు, జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగే ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ ను విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ కోరారు, గ్రౌండ్స్ లో షాపింగ్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు,వివిధ రంగాలకు చెందిన వ్యాపార సంస్థల సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న స్టాళ్లు పరిశీలించారు, 60 పైగా షాప్ లు ఏర్పాటు చేస్తున్నారని,ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు జరుగు తుందన్నారు,తగ్గిన నేపథ్యంలో మార్కెట్ ధర కంటే తక్కువ రేటు కు ఫెస్టివల్ లో లభిస్తాయని,విశాఖ ప్రజలు వినియోగించు కావాలని కోరారు.షాపింగ్ ఫెస్టివల్ లో భాగంగా జీఎస్టీపై అవగాహన శిబిరం ఏర్పాటుపై జీఎస్టీ అధికారులతో చర్చించారు, దీపావళి ఫెస్టివల్ బాణసంచా సామాగ్రి విక్రయించే స్టాల్స్ ను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం రోడ్డుకు అవతలవైపు ఉన్న మైదానాన్ని వినియోగించుకునేలా అధికారుల చర్యలు చేపట్టాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో స్టేట్ జీఎస్టీ అదనపు కమిషనర్ ఎస్. శేఖర్, టూరిజం అధికారిణి జె. మాధవి, జీవీఎంసీ, రెవెన్యూ, పోలీస్, సిఐఐ అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దాడి అప్పారావు(ఎలక్ట్రికల్) కి అశ్రు నివాళి



గోపాలపట్నం::**అక్షర విజేత:** గ్రేటర్ విశాఖ పరిది గోపాలపట్నం వర్తక సంఘం అధ్యక్షుడు ప్రముఖ వ్యాపారవేత్త దాడి అప్పారావు అనారోగ్యంతో మంగళవారం రాత్రి తుది శ్వాస విడిచారు, గోపాలపట్నం వర్తకులు,బంధువులు, అభిమానులు అధికసంఖ్యలో ఆయన పార్థీవ దేహాన్ని దర్శించి అశ్రు నయనాలతొ నివాళులు అర్పించారు,కొత్త పాలెం వాస్తవ్యులు అయిన అప్పారావు గత కొంతకాలంగా శ్రీ రామ్ నగర్ లొ నివాసం ఉంటూ శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్సు పేరిట వ్యాపారం చేస్తూ అందరితో సౌమ్యంగా ఉంటూ ఎలక్ట్రికల్ దాడి అప్పారావు గా ఖ్యాతి గాంచారని పలువురు సహచరులు కుటుంబసభ్యులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు,దాడి రమేష్,దాడి రత్నాకర్,బుద్ధ శివాజి,మల్ల సత్యం,దొడ్డి కిరణ్,బొద్దేటి విజయ్,మల్ల శ్రీను,గవర విజయ్,స్థానిక పాత్రికేయులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## - ఎం ఎల్ ఎ చిర్రి బాలరాజు.



బుట్టాయగూడెం.**అక్షర విజేత:** బుట్టాయిగూడెం మండలం అలివేరు గుబ్బల మంగమ్మ జలాశయం నుండి సుమారు 70 ఎకరాల ఆయకట్టుకు సాగు నీటిని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కష్టపడి పంటలు పండించే రైతులకు సకాలంలో నీరు అందించడం మన బాధ్యత అని వ్యాఖ్యానించారు.అలివేరు ప్రాజెక్టు ద్వారా సాగు నీరు విడుదల కావడం చాలా సంతోషం గా ఉందని , ఈ ప్రాంత రైతులు ఈ నీటిని ఉపయోగించుకొని ,అన్ని రకాల పంటలు పండించి ,ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎం ఎల్ ఎ ఆకాంక్షించారు.రైతుల సంక్షేమం కొరకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు నిదర్శనమే ఇటీవల తగ్గించిన జి ఎస్ టి పన్నులు అని అన్నారు.వ్యవసాయ రంగంలో సాంప్రదాయ



పద్ధతులతో పాటుగా ఆధునిక , సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చని బాలరాజు సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, గ్రీన్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, జి.ఎస్.ఎన్. నాయుడు, జనసేన నాయకులు కోన కుమార్ నాయుడు, తీగల గోపాలకృష్ణ, మనోహర్, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# నక్కపల్లి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గామురళి నియామకం

**పోలీస్ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ**



పాయకరావుపేట : **అక్షర విజేత**అనకాపల్లి జిల్లా మండల కేంద్రం నక్కపల్లి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ (యుపిఎస్) పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జె.మురళిని నియమిస్తూ జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈయన ఇటీవల వరకు విశాఖ ఎంవీపి కాలనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తుండగా ఈమధ్య కొంత కాలంగా సిఐ మురళి విశాఖ రేంజ్ లో వేకెన్సీ రిజర్వ్ (విఆర్) లో ఉన్నారు. కాగా ఇక్కడ సీఐ గా పనిచేసిన కుమారస్వామిని ఈనెల 13 తేదీన ఆకస్మికంగా బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ కాగా ఆయన్ని వేకెన్సీ రిజర్వ్ లో ఉంచిన విషయం తెలిసిందే. సీఐ కుమార స్వామి 2024 ఆగస్టు 18న నక్కపల్లి యుపిఎస్ స్టేషన్ తొలి సీఐగా బాధ్యతలు చేపట్టారు. కాగా కేవలం 14 నెలలఆ కాలంలోనే సీఐ కుమారస్వామి ఆకస్మిక బదిలీ కావడం స్థానికంగా చర్చనీయాంశమైంది. తాజాగా ఇక్కడకు కొత్త సిఐగా బదిలీ అయిన మురళి గురువారం ఏకాదశి కానున్నందున ఆరోజు శుభముహూర్తాన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించవచ్చని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి.

# తెలంగాణలో ప్రజలు వదిలేసి వెళ్లిపోయిన వేల కోట్ల విలువైన ఈ భూములు ఎవరికి చెందుతాయి ?



"తెలంగాణలో రూ.10 వేల కోట్లకు పైగా విలువైన ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయి. వాటిపై అధికారులతో సమీక్షించాం. మార్చి 15లోగా క్షేత్రస్థాయిలో సర్వే చేసి వివరాలు ఇవ్వాలని చెప్పాం" అంటూ కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు.దీంతో ఇప్పుడు ఈ ఎనిమీ ప్రాపర్టీ లెక్కలు తేల్చే పనిలో ఉన్నారు అధికారులు.ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎనిమీ ప్రాపర్టీలున్నాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. వీటిలో చాలావరకు అన్యాక్రాంతమైనట్లుగా అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు వాటిని తిరిగి తీసుకోవడం అధికారులకు సవాలుగా మారనుందనే చెప్పాలి."అధికారులు చెబుతున్న వివరాల ప్రకారం, చాలా ప్రాంతాల్లో ఇవి ఆక్రమణకు గురైనట్లుగా తెలుస్తోంది. వాటిని ఏ విధంగా తిరిగి స్వాధీనం చేసుకోవాలనే విషయాన్ని ఆలోచిస్తాం. అవసరమైతే తిరిగి ప్రజలకే అందించేలా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది" అని చెప్పారు బండి సంజయ్.

**హైదరాబాద్ చుట్టుపక్కలే ఎక్కువ**

ఎనిమీ ప్రాపర్టీస్ తెలంగాణలో నాలుగు జిల్లాల్లో ఉన్నప్పటికీ హైదరాబాద్ చుట్టుపక్కలే ఎక్కువగా ఉన్నాయి.హైదరాబాద్ జిల్లా బాకారంలో 5,578 గజాలు, బహదూర్ పురాలోని రికాబ్ గంజ్‌లో 3,300 గజాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో 40 ఎకరాలు, వికారాబాద్ జిల్లా అలంపల్లిలో 17.22 ఎకరాలు ఉన్నాయని రెవెన్యూ అధికారులు, కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ, మియాపూర్ పరిధిలో ఎనిమీ ప్రాపర్టీలు రికార్డుల్లో ఉన్నట్లుగా చెబుతున్నప్పటికీ, ఏళ్ల తరబడిగా పట్టించుకోకపోవడంతో అన్యాక్రాంతమైనట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

"హైదరాబాద్ జిల్లా పరిధిలోని షేక్‌పేట మండలం, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఓల్డ్ బోయిన్‌పల్లి, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ, శేరిలింగంపల్లి మండలం మియాపూర్, గండిపేట, పుప్పాలగూడ ప్రాంతాల్లో ఎనిమీ ప్రాపర్టీలున్నాయి.వాటిపై అజమాయిషీ లేకపోవడంతో ఆక్రమణలకు గురవుతూ వచ్చాయి. ఈ ప్రాంతాల్లో దాదాపు 1,500 ఎకరాల ఎనిమీ ప్రాపర్టీ భూముల లెక్క తేలాల్సి ఉంది" అని రంగారెడ్డి జిల్లాకు చెందిన మాజీ రెవెన్యూ అధికారి ఒకరు బీబీసీకి చెప్పారు.ప్రస్తుతం ఈ భూములు ఎన్ని ఉన్నాయనేది పూర్తి వివరాలు తీసే పనిలో ఉన్నారు అధికారులు.

**ఏమిటీ ఎనిమీ ప్రాపర్టీ ?**

దేశంలో ఎనిమీ ప్రాపర్టీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 'ది ఎనిమీ ప్రాపర్టీ యాక్ట్ - 1968'ను తీసుకువచ్చింది. 1968 జులై 10 నుంచి ఇది అమల్లోకి వచ్చింది.ఎనిమీ ప్రాపర్టీస్ చట్టం ప్రకారం, ఆస్తులకు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ ఫర్ ఇండియా (సెపీ) పర్యవేక్షణ ఉంటుంది. ఇది కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉంటుంది.రాష్ట్రాల్లో జిల్లాస్థాయిలో కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యత ఉంటుంది.1962లో భారత్, చైనా మధ్య 1965, 1971లో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాలు జరిగాయి.ఈ యుద్ధాల తర్వాత కొందరు భారత్‌ను విడిచి చైనా, పాకిస్తాన్‌లకు వలస వెళ్లిపోయారు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో యుద్ధాల తర్వాత పెద్ద సంఖ్యలో ముస్లింలు తమకు సంబంధించిన భూములు, స్థిరాస్తులను వదిలి వలస వెళ్లిపోయారు."1968లో వచ్చిన చట్టం మేరకు అలా వలస వెళ్లిపోయిన వారి భూములు, ఇతర స్థిరాస్తులు స్వాధీనం చేసుకుంటున్నట్లుగా అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది" అని బీబీసీకి చెప్పారు మాజీ ఐఏఎస్ అధికారి సురేష్ పొద్దార్.ఈ ఆస్తుల ఆక్రమణలు, వివాదాలు రేగడంతో వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. దీంతో ఈ భూములకు ట్రస్టీగా సెపీ, యజమానిగా వేరే దేశానికి వలస వెళ్లిపోయిన వ్యక్తి ఉంటారని 2005లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.అయితే, కేంద్ర ప్రభుత్వం 2016లో ఎనిమీ ప్రాపర్టీస్ చట్టానికి సవరణ చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది. దీని ప్రకారం ఎనిమీ ప్రాపర్టీకి యజమానిగా కేంద్ర ప్రభుత్వం ఉంటుంది.ఈ చట్ట సవరణ బిల్లును 2017 మార్చి 14న లోక్‌సభ ఆమోదించింది.అలాగే, ఈ చట్టంలోని సెక్షన్ 8(ఏ) ప్రకారం ఈ ఆస్తులను అమ్ముకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది.నగరాల్లోని అత్యంత కీలకమైన ప్రాంతాల్లో ఎనిమీ ప్రాపర్టీస్ ఉండటం కారణంగా మార్కెట్ విలువ వేల కోట్లకు చేరుకుంది. దీంతో ప్రైవేటు వ్యక్తులు, కేంద్ర ప్రభుత్వం మధ్య వీటిపై కోర్టుల్లో వివాదాలు నడుస్తున్నాయి."రంగారెడ్డి జిల్లాలో చాలావరకు భూములు ఆక్రమణకు గురయ్యాయి. వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవడం ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా కష్టంతో కూడుకున్నది" అని చెప్పారు సురేష్ పొద్దార్.కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఎనిమీ ప్రాపర్టీ విషయంలో లెక్కలు తేల్చుతుండటంతో, మున్ముందు ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది చూడాల్సి ఉందన్నారు పొద్దార్.మార్చి 15లోగా ఎనిమీ ప్రాపర్టీ లెక్కలు సమర్పించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశించిన క్రమంలో అధికారుల సర్వే కీలకం కానుంది. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా పరిధిలో వందల కోట్ల విలువైన భూములకు సంబంధించి లెక్కలు తేలాల్సి ఉంది.

రూ.లక్ష కోట్ల ఎనిమీ ప్రాపర్టీస్

తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా ఎనిమీ ప్రాపర్టీస్ ఎన్ని ఉన్నాయనే విషయంపై స్పష్టత రావాల్సి ఉందని పేరు వెల్లడించడానికి ఇష్టపడని రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. దీనిపై సర్వే జరుగుతున్నట్లు తెలిపారు."ఎనిమీ ప్రాపర్టీల విషయంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ తక్కువగా ఉండేది. దీనివల్ల దశాబ్దాలుగా సరైన నిఘా లేకపోవడంతో ఆక్రమణకు గురయ్యాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆ లెక్కలు తీసే పనిలో ఉంది" అని ఆయన చెప్పారు.2017నాటికి దేశవ్యాప్తంగా 9500 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నట్లుగా ప్రభుత్వం గుర్తించిందని పీఆర్ఎస్ ఇండియా తన కథనంలో పేర్కొంది.ఇవి చాలావరకు పాకిస్తాన్‌కు వలస వెళ్లి, అక్కడ స్థిరపడిన వారివేనని ప్రభుత్వం చెబుతోంది. అప్పటికి ఈ ఆస్తుల విలువ రూ.1,04,339 కోట్లు ఉన్నట్లుగా పీఆర్ఎస్ ఇండియా కథనంలో ప్రస్తావించింది.

ఎనిమీ, ఎవాక్యూ ప్రాపర్టీల మధ్య తేడా ఏంటి?

ఎనిమీ ప్రాపర్టీలే కాదు, ఎవాక్యూ ప్రాపర్టీ పేరుతో కూడా భారత్‌లో ఆస్తులున్నాయి. ఇవి కూడా ఎక్కువగా హైదరాబాద్ చుట్టుపక్కలే ఉన్నాయి.ఎవాక్యూ ప్రాపర్టీని కాందిశీకుల భూమి అని కూడా పిలుస్తారు.దేశ విభజన సమయంలో జరిగిన ఘర్షణల తర్వాత పెద్ద సంఖ్యలో ముస్లింలు వారి భూములు, స్థిరాస్తులను వదిలి పాకిస్తాన్‌కు వలస వెళ్లారు.అలా వెళ్లిన వారి ఆస్తులను ఎవాక్యూ ప్రాపర్టీగా పిలుస్తారని సురేష్ పొద్దార్ చెప్పారు. ఎనిమీ, ఎవాక్యూ ప్రాపర్టీలు రెండూ వలస వెళ్లిపోయిన వారికి చెందిన భూములే అయినప్పటికీ, వారు వలస వెళ్లిన కాలం వేర్వేరు అని వివరించారు సురేష్ పొద్దార్.

# కుంభమేళాతో కోనసీమలో కొందరు రైతుల ఆనందం



కొన్నేళ్లుగా సరైన గిట్టుబాటు ధర లేక, పెట్టుబడి ఖర్చులు రాక నష్టాలలోనే సాగు చేస్తోన్న కోనసీమ కొబ్బరి రైతులలో ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న కుంభమేళా ఉత్సాహం నింపింది.కోనసీమ నుంచి భారీ సంఖ్యలో కొబ్బరికాయలు కుంభమేళాకు ఎగుమతి కావడంతో ఇక్కడి రైతులు చాలాకాలం తర్వాత లాభాలు కళ్లజూశారు.ఒకప్పుడు గోదావరి జిల్లాల్లో "కొబ్బరి చెట్టు కొడుకు కన్నా మిన్న" అనే సామెత బాగా వినపడేదని పెద్దలు చెబుతుంటారు. కొడుకులు చూసినా చూడకపోయినా ఇంటి దగ్గర పది కొబ్బరి చెట్లు ఉంటే బతికేయవచ్చు అనే నమ్మకంతో ఇక్కడి ప్రజలు ఉండేవారు.అంతటి వైభవం ఉన్న కొబ్బరి పంటను నమ్ముకున్న రైతులు కొన్నాళ్లుగా నష్టాల్లో ఉన్నారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధర సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు.సరిగ్గా ఈ సమయంలోనే గతనెలలో ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా మొదలైంది.కుంభమేళాలో జరిగే పూజలు, ఇతరత్రా వైదిక కార్యకలాపాల కోసం కోనసీమ జిల్లా నుంచి పెద్దసంఖ్యలో కొబ్బరికాయలు ఎగుమతి కావడం, ధర కూడా 14 నుంచి 16 రూపాయల వరకు చేరడంతో రైతులు, వ్యాపారులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

**ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తిన కొబ్బరికాయలు**



"ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగుతున్న కుంభమేళా.. కోనసీమ కొబ్బరి రైతులకు వరం అనే చెప్పాలి. కుంభమేళాకు లక్షల సంఖ్యలో కొబ్బరికాయలు ఎగుమతి కావడం, ఒక్కసారిగా డిమాండ్ ఏర్పడటంతో కొబ్బరి ధరలు అమాంతం పెరగడం ఆనందదాయకం. చాలాకాలం తర్వాత కొబ్బరి ధరలు పెరగడం వల్ల రైతులు చాలా ఉత్సాహంగా ఉన్నారు" అని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన కొబ్బరి రైతు, కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ సీఈవో అడ్డాల గోపాలకృష్ణ బీబీసీకి తెలిపారు.మరో రైతు, అమలాపురానికే చెందిన అబ్బిరెడ్డి రంగబాబు మాట్లాడుతూ "మా కొబ్బరి కాయ కుంభమేళాకు వెళ్లింది కాబట్టే ఎంతో కొంత గిట్టుబాటు ధర వచ్చింది. ఐదారేళ్ల కిందట ఐదారు రూపాయలే ఉండగా, మొన్నటివరకు పది రూపాయలు రావడం గగనంగా మారింది. ఇప్పుడు ఏకంగా 14 రూపాయలకు కొంటున్నారు" అని అన్నారు.ఇక మరో రైతు వంకాయల స్వామి ప్రకాశ్ మాట్లాడుతూ.. 'నా పొలంలోని కాయలు కుంభమేళాకు వెళ్లడంతో వెయ్యి కాయల ధర రూ. 16 వేల నుంచి 16,500 వరకు వెళ్లింది' అని సంతోషాన్ని వెలిబుచ్చారు.కాగా, కుంభమేళా తర్వాత పరిస్థితి ఏమిటనే ఆందోళన కోనసీమ కొబ్బరి రైతుల్లో కనిపిస్తోంది."కుంభమేళా అయిపోతోందన్న భయం ఇక్కడి రైతుల్లో కనిపిస్తోంది. ధర మళ్లీ నెమ్మదిగా పాత స్థితికి చేరుకుంటుందన్న ఆందోళన రైతుల్లోఉంది" అని గోపాలకృష్ణ అన్నారు.

**కొబ్బరి రైతుల సమస్యేంటి?**

ప్రపంచ కొబ్బరి ఉత్పత్తిలో భారతదేశం మూడో స్థానంలో ఉంది. ఉత్పత్తిలో దేశంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక తరువాత ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో ఉంది.రాష్ట్రంలో దాదాపు మూడు లక్షల ఎకరాల వరకు కొబ్బరి విస్తీర్ణం ఉండగా, ఒక్క డాక్టర్



అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే లక్షా 5వేల ఎకరాల్లో కొబ్బరి పంట సాగవుతోంది. 2000 సంవత్సరం వరకు కొబ్బరి సాగు బాగానే ఉండేది.అయితే ఆ తర్వాతి నుంచి ఎర్ర నల్లి, తెల్ల దోమ వంటి తెగుళ్లు ఆశించడంతో దిగుబడి బాగా తగ్గింది.మరోవైపు మార్కెట్లో ధరలు హెచ్చుతగ్గులుగా ఉండటం వల్ల కూడా నష్టపోతున్నామని కొబ్బరి రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**అమెరికా నుంచి వచ్చిన తెల్లదోమతో..**

"కోనసీమలో ఎకరం కొబ్బరి తోట ఉంటే ప్రతి నెలా వెయ్యి కొబ్బరి కాయలు దించే వారు. కానీ 2000 సంవత్సరంలో అమెరికా నుంచి వచ్చిన తెల్లదోమ వల్ల పంట తీవ్రంగా దెబ్బతిని కాయసైజు, నాణ్యత తగ్గింది. దేశంలో ముందుగా పొలాచ్చిలో కనిపించిన ఆ తెల్ల దోమ ఆ తర్వాత అన్ని ప్రాంతాల్లోని కొబ్బరి పంటలనూ నాశనం చేసింది. అప్పటి నుంచి దిగుబడులు తగ్గాయి. గతంలో ప్రతి నెలా లేదంటే 45 రోజులకు పంట వచ్చేది. ఇప్పుడు మూడు, నాలుగు నెలలకు పంట వస్తోంది" అని రైతులు గోపాలకృష్ణ, అబ్బిరెడ్డి రంగబాబు చెప్పారు.

**కాయ నాణ్యత కూడా..**

"తెల్లదోమ ప్రభావంతో పాటు నల్లతెగులు వల్ల కొబ్బరిపై మచ్చలు ఏర్పడి.. కాయ సైజు తగ్గిపోతోంది. తద్వారా దిగుబడి తగ్గుతోంది. కాయ బాగుంటే ఇచ్చే రేటుకు, మచ్చ ఉన్న కాయకి ఇచ్చే రేటుకు తేడా సగానికి సగం ఉంటుంది. ఒకప్పుడు మొత్తం ఆకు పచ్చగా కనిపించే కొబ్బరితోటలో ఇప్పుడు మచ్చకాయలే ఎక్కువ కనిపిస్తున్నాయి" అని రైతు వంకాయల స్వామి ప్రకాశ్ బీబీసీకి తెలిపారు.పంటకు ఆశించే తెగుళ్లకు రైతులందరూ మందులు స్ప్రే చేస్తేనే ఉపయోగం ఉంటుందని చెబుతున్నారు.పక్క పొలంలోని రైతు చేయకపోయినా.. ఆ పంట తెగులు పక్కనే ఉన్న మందు కొట్టిన పంటను కూడా నాశనం చేస్తోందని, పంట ఎదగనివ్వడం లేదని పేరూరుకు చెందిన రైతు మోటూరు సూరిబాబు అన్నారు.

**'ప్రభుత్వాలు ఆదుకోవాలి'**

"కోనసీమలో కొబ్బరి ఉప ఉత్పత్తుల తయారీ లేకపోవడం వల్ల కేవలం కొబ్బరికాయలు ఎగుమతిపైనే రైతులు ఆధారపడాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు ముందుగా కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తేనే సీజన్‌లతో సంబంధం లేకుండా కొబ్బరి రైతు స్థిరమైన లాభాలను పొందుతారు" అని ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె. శ్రీనివాసరావు బీబీసీతో అన్నారు.అలాగే కేంద్రప్రభుత్వం కొబ్బరికాయలకు గిట్టుబాటు ధరను పెంచాలని ఆయన కోరారు.'కేంద్రం ఈ ఏడాది బంతి కొబ్బరికి రూ. 12,100, మిల్లింగ్ కొబ్బరికి రూ.11, 528 గిట్టుబాటు ధరగా ప్రకటించింది. కానీ రైతుకు పెరిగిన పెట్టుబడి ధరలు, దిగుబడి స్థాయిలు చూస్తే ఆ ధరలు ఏమాత్రం సరిపోవు" అని శ్రీనివాసరావు చెప్పారు.

క్వింటా కొబ్బరికి కనీసం రూ. 15 వేలు ఉండాలని రైతులు అడుగుతున్నారని, ఆ మేరకు కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు.నాఫెడ్ (నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) లేదా ఆయిల్‌ఫెడ్ (ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి కొబ్బరి కొనుగోలు చేయాలని శ్రీనివాసరావు కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటునిస్తేనే కొబ్బరి రైతు సాగు చేసే పరిస్థితి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బీవీ రమణకొబ్బరి రైతులకు లాభాలు ఎలా తీసుకురావాలన్న దానిపై రాష్ట్ర ప్రభుత్వపరంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బీవీ రమణ బీబీసీకి తెలిపారు."ముందుగా ప్రభుత్వపరంగా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. కోల్డ్ స్టోరేజీల మాదిరిగా రైతులు కొబ్బరి పంట రాగానే అవసరమైతే మూడు, నాలుగు నెలలు దాచుకుని మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకునే వీలు కల్పిస్తాం" అని ఆయన చెప్పారు.అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేసి కొబ్బరి ఆధారిత ఉత్పత్తుల తయారీ, అమ్మకాన్ని ప్రోత్సహిస్తామని రమణ చెప్పారు.

# తెలంగాణలో పండే 'టమోటా మిర్చి' స్పెషాలిటీ



అది వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామం. పాలడుగుల రామయ్య అనే వ్యక్తి తన ఇంటి అరుగుపై కూర్చుని కొడుకు, కోడలు, ఇంజినీరింగ్ చదువుతున్న మనవడితో తమ కుటుంబ వ్యవసాయ నేపథ్యం గురించి మాట్లాడుతున్నారు. మూడు తరాల అనుభవాల ముచ్చట్లు అవి."మా తాత, నాన్న, నేను, ఆ తర్వాత నా కొడుకు వరకు ఇలాగే కొనసాగుతోంది. ఆ విత్తనాల మూలం ఎక్కడ? ఎలా, ఎప్పుడు అనే విషయాలేవీ మాకు తెలియదు" అన్నారు రామయ్య.దేశవాళీ రకం 'చపాట మిరప' పంట గురించి వారు మాట్లాడుతున్నారు. దీన్నే 'టమోటా మిర్చి' అని కూడా పిలుస్తారు. ఈ పండు మిరపకాయలు టమోటా ఆకారంలో ఉంటాయి.సాధారణ మిరప రకాలతో పోలిస్తే ఎక్కువ ఎరుపు, తక్కువ కారం చపాట మిర్చీ ప్రత్యేకత. అంతేకాదు ఈ పంట తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లాకే పరిమితమని ఇక్కడి అధికారులు చెబుతున్నారు.చపాట మిర్చికి జీఐ ట్యాగ్ (జియోగ్రాఫికల్ ఇండికేషన్) గుర్తింపు ప్రక్రియ చివరి దశలో ఉంది. ఇటీవల 'జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ జర్నల్'లో చపాట మిర్చి వివరాలు ప్రచురితం అయ్యాయి.ఏవైనా ఉత్పత్తులకు ప్రత్యేక లక్షణాలుంటే వాటి భౌగోళిక స్థానం, లక్షణాలను జీఐ ట్యాగ్ గుర్తిస్తుంది. దీనిద్వారా ఆ ఉత్పత్తిని ఇతరులు కాపీ చేయకుండా వాటి మేథోపరమైన హక్కులపై చట్టపరంగా రక్షణ లభిస్తుంది."జీఐ గుర్తింపు వస్తే ఖచ్చితంగా అది మాకు గర్వకారణం. ఎక్కడా లేనిది మా దగ్గరుందంటే గొప్పతనమే కదా!" అని అన్నారు లక్ష్మీప్రసాద్."చిన్నప్పుడు సెలవుల్లో మా పొలానికి వెళ్లేవాడిని. ఇతర రాష్ట్రాల మార్కెట్లకు ఎగుమతి చేసే మిరప బస్తాలను గుర్తుపట్టేలా వాటిపై మా తాతయ్య, నాన్న పేరు మార్కర్ పెన్‌తో రాయడం, బస్తాలు లెక్కపెట్టడం నాకింకా గుర్తుంది" అని ఆయన చెప్పారు.

## చపాట మిర్చి



చపాట మిర్చిని స్థానికంగా దొడ్డుకాయ, లబ్బకాయ, నీటి కాయ, మోదాలు, దేశవాళీ, సింగిల్ పట్టి, డబుల్ పట్టీ, టమోటా.. ఇలా వివిధ రకాల పేర్లతో పిలుస్తారు.జీఐ జర్నల్‌లో ప్రచురించిన వివరాల ప్రకారం.. ఉమ్మడి వరంగల్‌లో నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, ములుగు, శాయంపేట్, పరకాల, నడికుడ, మొగుల్లపల్లి, టేకుమట్ల, చిట్యాల, ఘనపూర్, భూపాలపల్లి, వెంకటాపూర్ ప్రాంతాలకు ఈ పంట సాగు పరిమితమైంది.కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టీకల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త భాస్కర్ కొంతకాలం 'చపాట'పై పరిశోధనలు చేశారు. ఈ పంట కొన్ని ప్రాంతాలకే పరిమితమవడంపై ఆయన బీబీసీకి వివరించారు.'ఈ ప్రాంతాల్లో అధిక వర్షపాతం, చల్లటి వాతావరణం, కాయ అభివృద్ధి దశలో పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయి. ఇక్కడి ఎర్ర, నల్ల రేగడి నేలల్లో ఉదజని సూచిక (పీహెచ్) 7.5 వరకు ఉండటం వల్ల సాధారణ మిరప రకాలతో పోలిస్తే అధిక రంగు, తక్కువ కారం లక్షణాలుంటాయి. మిరపలోని అతి తక్కువ ఎస్‌హెచ్‌యూ (స్కావిల్లే హీట్ యూనిట్స్)వల్ల ఘాటు తక్కువగా ఉంటుంది" అని భాస్కర్ చెప్పారు.చపాట మిర్చిలోని ప్రత్యేక లక్షణాల వల్ల పచ్చళ్లు, పానీయాలు, ఆహారశుద్ధి, ఐస్‌క్రీమ్ కలర్స్, లిప్ స్టిక్, నూనెల తయారీలలో వాడుతున్నారని ఆయన తెలిపారు.స్థానిక మార్కెట్‌లతో పాటూ జాతీయస్థాయిలో దిల్లీ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు చపాట మిర్చి ఎగుమతి చేస్తున్నారు.ప్రతి సంవత్సరం సుమారు ఏడు వేల ఎకరాల్లో 10 వేల మెట్రిక్ టన్నుల చపాట మిర్చి ఉత్పత్తి జరుగుతోందని భాస్కర్ తెలిపారు."ఒక్కో ప్రాంతంలో ఒక్కో పంట ఎక్కువగా పండిస్తుంటారు. మాకు చపాట మిర్చి ప్రత్యేకం. దీని రంగు బాగుంటుంది. పచ్చళ్లకు ఉపయోగిస్తాం. కూరల్లో చిక్కదనం (గ్రేవీ) వస్తుంది. ఏటా ఈ కారం పొడిని పంపాలని దూరప్రాంతాల బంధువులు, స్నేహితుల నుంచి కాల్స్ వస్తాయి" అని తిమ్మంపేటకు చెందిన మహిళా రైతులు, గృహిణులైన నరహరి సునీత, పాలడుగుల స్వప్న వివరించారు.రైతులు చపాట మిర్చి విత్తనాలను సంప్రదాయ పద్ధతిలో ఇంటి వద్దే తయారు చేస్తున్నారు.ఆగస్టులో విత్తనాలు వేసి, నారు పోస్తారు. సెప్టెంబర్ మొదటి వారంలో నాట్లు వేస్తారు. పంట కాలం 5 నుంచి 6 నెలలు.చపాట విత్తన నిల్వలో మహిళలది చెప్పుకోదగ్గ పాత్ర ఉంది.తిమ్మంపేటకు చెందిన శ్రీమతమ్మ ఈ పంట గురించి మాట్లాడుతూ.. "చపాట మిర్చి మా జీవితంలో ఒక భాగం. ఈ పంట సాగులో 50 ఏళ్ల అనుభవం నాది. విత్తనాలు ఇంటి వద్దే తయారు చేస్తాం. నాణ్యమైన కాయల నుంచి విత్తనాలు తీసి ఎండబెట్టి, పురుగు పట్టకుండా పౌదరు (రసాయనం కలిపి) నిల్వచేస్తాం. నారు పోసే ముందు మరోసారి ఎండబెడతాం" అని అన్నారు.చపాట మిర్చికి కొన్నేళ్లుగా దోమ, నల్లి తెగుళ్లు సోకుతున్నాయి. తక్కువ విస్తీర్ణంలో సాగయ్యే ఇలాంటి పంటల విత్తనాలు భద్రపరచడం, పరిరక్షించడం సవాల్‌తో కూడుకున్న పని



అని శాస్త్రవేత్తలు అంటున్నారు. ప్రతి ఏటా విత్తనశుద్ధి క్రమం తప్పకుండా జరపాలని సూచిస్తున్నారు.వ్యవసాయ శాస్త్రవేత్తల రిపోర్టుల ప్రకారం.. గత 80 ఏళ్ల నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలో చపాట మిర్చి సాగవుతోంది.ప్రత్యేక లక్షణాలున్న ఈ చపాట మిర్చికి జీఐ గుర్తింపు కోసం వరంగల్ జల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేటకు చెందిన రైతులు సంఘంగా ఏర్పడి 'తిమ్మంపేట చిల్లీ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్' పేరుతో 2022లో దరఖాస్తు చేశారు.కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ పరిధిలోని జన్నారెడ్డి వెంకట్ రెడ్డి హార్టికల్చర్ రీసర్చ్ స్టేషన్ (మల్యాల, మహబూబాబాద్ జిల్లా) జీఐ గుర్తింపునకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక, పరిశోధనా సహకారాలను అందించింది."జీఐ గుర్తింపుతో దూరప్రాంతాల నుంచి మా దగ్గరికే కొనుగోలుదారులు వస్తారు. మార్కెటింగ్ అవకాశాలు మెరుగవుతాయి. మధ్యవర్తులు లేకుండా మా సంఘంతో నేరుగా వ్యాపారం చేయడం వల్ల రైతులకు లాభం చేకూరుతుంది. తక్కువ విస్తీర్ణంలో పండించే పంట కాబట్టి స్థిరమైన ధర పలుకుతుంది" అని తిమ్మంపేట చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షుడు నరహరి రాజ్‌కుమార్ రెడ్డి బీబీసీతో అన్నారు.'జీఐ ట్యాగ్‌తో చపాట సాగు చేసే రైతులు సొంత లోగోతో బ్రాండ్ క్రియేట్ చేసుకోవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో వీరి ఉత్పత్తులకు ఎక్కువ ధర పలికే అవకాశాలుంటాయి. ఈ పంట సాగు ప్రాంతాల్లో లోకల్ టూరిజం కూడా అభివృద్ధి చెందుతుంది. అంతర్జాతీయ ప్రదర్శనల్లో వరంగల్ చపాట చిల్లీ ఉత్పత్తులు ప్రదర్శించవచ్చు" అని శాస్త్రవేత్త భాస్కర్ తెలిపారు.

# పెట్రోలియం ధరల్లో హెచ్చుతగ్గులు

మూడో నెలా ఎగుమతులు డౌన్

జనవరిలో 2.38 శాతం క్షీణత

36.43 బిలియన్ డాలర్లకు పరిమితం

23 బిలియన్ డాలర్లకు పెరిగిన వాణిజ్య లోటు

గ్లోబల్ అనిశ్చితులు కారణం



అంతర్జాతీయంగా అనిశ్చితి, పెట్రోలియం ధరల్లో తీవ్ర ఒడిదుడుకులతో వరుసగా మూడో నెలా భారత ఎగుమతులు క్షీణించాయి. జనవరిలో 2.38 శాతం తగ్గి 36.43 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. మరోవైపు, దిగుమతులు 10 శాతం పెరిగి 59.42 బిలియన్ డాలర్లకు చేరడంతో వాణిజ్య లోటు సుమారు 23 బిలియన్ డాలర్లుగా నమోదైంది. కేంద్ర వాణిజ్య శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్%-%జనవరి మధ్య కాలంలో ఎగుమతులు 1.39 శాతం పెరిగి 358.91 బిలియన్ డాలర్లకు, దిగుమతులు 7.43 శాతం పెరిగి 601.9 బిలియన్ డాలర్లకు చేరాయి. వాణిజ్య లోటు 242.99 కోట్లుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ ఇటు ఉత్పత్తులు, అటు సర్వీసుల ఎగుమతుల్లో భారత్ మెరుగ్గానే ఉంటోందని వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బరత్వాల్ తెలిపారు. ఎలక్ట్రానిక్స్, ఫార్మా, బియ్యం, రత్నాభరణాల్లాంటి రంగాలు జనవరిలో మెరుగైన వృద్ధి రేటు సాధించినట్లు వివరించారు. 2024-25లో భారత్ ఎగుమతులు 800 బిలియన్ డాలర్ల స్థాయిని దాటగలవని ధీమా వ్యక్తం చేశారు. 2023%-%24లో ఇవి 778 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

పసిడి దిగుమతులు 41 శాతం అప్..

దేశీయంగా డిమాండ్ నెలకొనడంతో జనవరిలో బంగారం దిగుమతులు 41% పెరిగి 2.68 బిలియన్ డాలర్లకు చేరాయి. గత జనవరిలో వీటి విలువ 1.9 బిలియన్ డాలర్లు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్%-%జనవరి మధ్య కాలంలో పసిడి దిగుమతులు 32 శాతం పెరిగి 37.85 బిలియన్ డాలర్ల నుంచి ఏకంగా 50 బిలియన్ డాలర్లకు చేరాయి. సురక్షిత సాధనంగా బంగారంపై నమ్మకం, అంతర్జాతీయంగా అనిశ్చితుల వల్ల ఇన్వెస్టర్లు డైవర్సిఫికేషన్‌కి ప్రాధాన్యం ఇస్తుండటం, బ్యాంకుల నుంచి డిమాండ్ పెరగడం, కస్టమ్స్ సుంకాల తగ్గింపు మొదలైన అంశాలు పసిడి దిగుమతులు పెరగడానికి కారణమయ్యాయి.

జనవరిలో క్రూడాయిల్ దిగుమతులు 16.56 బిలియన్ డాలర్ల నుంచి 13.43 బిలియన్ డాలర్లకు తగ్గాయి. రత్నాభరణాల ఎగుమతులు 16 శాతం పెరిగి 3 బిలియన్ డాలర్లకు చేరగా, వెండి దిగుమతులు 83% పెరిగి 883 మిలియన్ డాలర్లకు చేరాయి. జనవరిలో సర్వీసుల ఎగుమతుల విలువ 31.01 బిలియన్ డాలర్ల నుంచి 38.55 బిలియన్ డాలర్లకు పెరిగాయి. సర్వీసుల దిగుమతులు 14.84 బిలియన్ డాలర్ల నుంచి 18.22 బిలియన్ డాలర్లకు పెరిగాయి. పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 59 శాతం క్షీణించి 3.56 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. కమోడిటీలు, మెటల్ ధరల్లో హెచ్చుతగ్గులతో పాటు టారిఫ్ యుద్ధాలు తదితర అంశాల కారణంగా ఎగుమతులపై ప్రభావం పడినట్లు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఈవో) ప్రెసిడెంట్ అశ్వని కుమార్ తెలిపారు. అయితే, వాణిజ్య లోటు, దిగుమతులు పెరగడమనేది దేశీ పరిశ్రమపై ప్రతికూల ప్రభావం చూపవచ్చనే ఆందోళన నెలకొందని వివరించారు. వాణిజ్య శాఖ గణాంకాల ప్రకారం జనవరిలో కీలక వాణిజ్య భాగస్వామి అమెరికాకు ఎగుమతులు 39 శాతం పెరిగి 8.44 బిలియన్ డాలర్లకు చేరగా, దిగుమతులు 33 శాతం పెరిగి 3.57 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఏప్రిల్%-%జనవరి మధ్య కాలంలో ఎగుమతులు సుమారు 9 శాతం వృద్ధి చెంది 68.46 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. 2023%-%24లో భారత్‌కి అమెరికా అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా నిల్చింది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 119.71 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో 77.51 బిలియన్ డాలర్ల విలువ చేసే ఎగుమతులు ఉండగా, 42.19 బిలియన్ డాలర్ల దిగుమతులు నమోదయ్యాయి. అమెరికాతో భారత్‌కి 35.31 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులు నమోదైంది. ఇరు దేశాలు 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్న సంగతి తెలిసిందే.

## అడ్వైజర్లు, అనలిస్టులు అన్ని వివరాలు ఇవ్వాల్సిందే



పెట్టుబడి సలహాదారులు (ఐఏలు), పరిశోధన విశ్లేషకులు (ఆర్ఏలు) తమ సేవలకు సంబంధించి అన్ని నియమాలు, షరతులను ముందుగానే క్లయింట్లకు వెల్లడించాలని సెబీ ఆదేశించింది. సెబీతో సంప్రదింపుల అనంతరం పరిశ్రమకు చెందిన రీసెర్చ్ అనలిస్ట్ అడ్మినిస్ట్రేషన్ అండ్ సూపర్‌వైజరీ బాడీ (ఆర్ఏఏఎస్‌బీ) లేదా ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ అడ్మినిస్ట్రేషన్ అండ్ సూపర్‌వైజరీ బాడీ (ఐఏఏఎస్‌బీ) అత్యంత ముఖ్యమైన నిబంధనలు, షరతులను (ఎంఐటీసీ) ఖరారు చేయాల్సి ఉంటుందని సెబీ తన సర్క్యులర్‌లో పేర్కొంది. ఆర్ఏలు జూన్ 30 నాటికి ఎంఐటీసీని ప్రస్తుత క్లయింట్లకు ఈ మెయిల్ లేదా మరో విధానంలో వెల్లడించాలని ఆదేశించింది. కొత్త క్లయింట్లతో ఈ మేరకు ఒప్పందంపై సంతకాలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. బ్యాంక్ బదిలీ లేదా యూపీఐ ద్వారా స్వీకరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. 'స్థిర విధానంలో ప్రస్తుతం ఒక క్లయింట్ కుటుంబానికి వార్షిక ఫీజు పరిమితి రూ.1,51,000. ఆస్తుల విలువలో అయితే ఏటా 2.5 శాతం మించకూడదు' అని సెబీ పేర్కొంది.

**పెనాల్టీలు వేయాల్సింది టెల్కోలపై కాదు: సీఓఏఐ**

స్పామ్ కాల్స్, మెసేజ్‌లను కట్టడి చేయడానికి టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ కొత్త నిబంధనలతో టెల్కోలకు పెనాల్టీలు గణనీయంగా పెరిగాయని సెల్యులర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) ఆందోళన వ్యక్తం చేసింది. ఓటీటీ కమ్యూనికేషన్ సర్వీసెస్‌కు ఎటువంటి నియంత్రణ లేకపోవడం వల్ల స్పామ్ సంఖ్య పెరుగుతోందని వెల్లడించింది. 'టెలికం ఆపరేటర్లు స్పామ్ కాల్స్, మెసేజ్‌లను అరికట్టడానికి పుష్కలంగా చర్యలు తీసుకున్నాయి. అయాచిత కమ్యూనికేషన్ల పరిమాణంలో గణనీయ పెరుగుదల, అలాగే న్యాయబద్ధ వాణిజ్య కమ్యూనికేషన్ అంతా ఓటీటీ కమ్యూనికేషన్ యాప్‌లకు మారింది. ఇది దేశంలో ఆర్థిక నేరాల పెరుగుదలకు దారితీసింది. టెలికం సర్వీస్ ప్రొవైడర్లపై పెనాల్టీలు ఏ ప్రయోజనాన్ని అందించవు. అవసరమైతే టెలిమార్కెటర్ డెలివరీ కంపెనీలు లేదా వాణిజ్య సమాచార ప్రసారాల వాస్తవ రూపకర్తలు, లబ్ధిదారులైన ప్రధాన సంస్థలపై ఈ పెనాల్టీలు వేయాలి' అని సీఓఏఐ డైరెక్టర్ జనరల్ ఎస్.పి.కొచ్చర్ అన్నారు.

# రూ.250కే జన్‌నివేష్ సిప్

ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ ఆవిష్కరణ

యోనోతోపాటు ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లపై లభ్యం




తక్కువ మొత్తంతో మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడికి ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ పరిష్కారం కొనుగొంది. జన్‌నివేష్ సిప్ పేరుతో రూ.250 నుంచి పెట్టుబడికి వీలు కల్పిస్తున్నట్టు ప్రకటించింది. సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్ దీన్ని ప్రారంభించారు. రూ.250 సిప్ తనకు అత్యంత ఇష్టమైన స్వప్నాల్లో ఒకటని బుచ్ పేర్కొన్నారు. ఈ తరహా అతి స్వల్ప పెట్టుబడుల ఉత్పత్తులు లక్షలాది మందికి సంపద సృష్టిలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. 'భారత్ వృద్ధి చెందే క్రమంలో సంపద సృష్టి జరుగుతుంది. చిన్న మొత్తాల రూపంలో అయినా ప్రతి ఒక్కరికీ అందాలి. జన్‌నివేష్ అంటే నా దృష్టిలో అర్థం ఇదే' అని మాధవి పేర్కొన్నారు. గతంలో బ్యాంక్‌లు, ఆర్థిక సంస్థలు రూ.100, రూ.500 సిప్‌లు ప్రవేశపెట్టినప్పటికీ అధిక నిర్వహణ వ్యయాల కారణంగా వాటికి కొనసాగించలేకపోయినట్టు చెప్పారు. సూక్ష్మ సిప్‌లు ఆర్థికంగా లాభసాటి కావాలంటే, రెండేళ్లలోపే వాటికి సంబంధించి లాభం%-%నష్టంలేని స్థితి(స్టేబుల్‌గా ఉండేలా)ని సాధించేలా చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. 'డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల సాయంతో రూ.250 సిప్ ద్వారా మొదటిసారి ఇన్వెస్టర్లు, అసంఘటిత రంగంలోని చిన్న మొత్తాల పొదుపరులను ఆకర్షించగలం' అని ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ ఎండీ, సీఈవో నందకిషోర్ ప్రకటించారు. అందరికీ ఆర్థిక సేవలను మరింత సమర్థవంతంగా చేరువ చేసే దిశగా తాము ఉత్పత్తుల అభివృద్ధి, ప్రక్రియలు, టెక్నాలజీలపై దృష్టి సారిస్తామని ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. యోనో యాప్‌తోపాటు పేటీఎం, జెరోదా, గ్రోవ్ ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రతీ యూజర్ జన్‌నివేష్ సిప్‌ను పొందొచ్చని ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ ప్రకటించింది.

## పరుగు ఆపని పసిడి! తులం ఎంతంటే



ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా పెరుగుతున్న బంగారం ధర త్వరలో తులం రూ.ఒక లక్షకు చేరుతుందని కొందరు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో మంగళవారం రోజున గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.79,700 (22 క్యారెట్స్), రూ.86,950 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. సోమవారం ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా రూ.300, రూ.330 పెరిగింది. చెన్నైలో మంగళవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.300, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.330 పెరిగింది. దీంతో గోల్డ్ రేటు రూ.79,700 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ.86,950 (24 క్యారెట్స్ 10 గ్రామ్ గోల్డ్)కు చేరింది. దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే పెరిగింది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ.300 పెరిగి రూ.79,850కు చేరుకోగా.. 24 క్యారెట్ల ధర రూ.330 పెరిగి రూ.87,100 వద్దకు చేరింది.

**వెండి ధరలు**

బంగారం ధరలు పెరుగుతున్నా వెండి ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు రాలేదు. మంగళవారం వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. కేజీ వెండి రేటు రూ.1,08,000 వద్ద ఉంది.

## నష్టాల్లో కదలాడుతున్న స్టాక్‌మార్కెట్ సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9:21 సమయానికి నిఫ్టీ 42 పాయింట్లు నష్టపోయి 22, 918కు చేరింది. సెన్సెక్స్ 83 పాయింట్లు దిగజారి 75,919 వద్ద ట్రేడవుతోంది. అమెరికా డాలర్ ఇండెక్స్ 106.92 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్‌ఆయిల్ బ్యారెల్ ధర 75.45 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.51 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో లాభాలతో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 0.01 శాతం నష్టపోయింది. నాస్‌డాక్ 0.41 శాతం పెరిగింది. ఎడాపెడా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫ్ఐఐ) అమ్మకాలతో ఆందోళన చెందుతున్న మదుపరులకు కాస్త ఊరటనిచ్చే ప్రయత్నం చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పెట్టుబడులపై మంచి రాబడులను అందించే పటిష్ట స్థితిలో భారత ఎకానమీ ఉండటంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగుతున్నారని ఆమె చెప్పారు. 'ఎఫ్ఐఐలు తమకు అనువైనప్పుడు లేదా లాభాలను స్వీకరించే అవకాశం ఉన్నప్పుడు వైదొలుగుతూ ఉంటారు. భారత ఎకానమీలో నేడు పెట్టుబడులపై మంచి రాబడులు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. దానికి తగ్గట్లే లాభాల స్వీకరణ కూడా జరుగుతోంది' అని తెలిపారు. ఎఫ్ఐఐలు గతేడాది అక్టోబర్ నుంచి రూ.1.56 లక్షల కోట్ల మేర స్టాక్స్ అమ్మగా.. ఇందులో ఏకంగా రూ.లక్ష కోట్ల స్టాక్స్ విక్రయాలు ఈ ఏడాది స్వల్ప కాలంలోనే నమోదవడం తెలిసిందే.

# రూ.80 వేలు ఇన్వెస్ట్ చేస్తే రూ.1.15 లక్షలు గ్యారెంటీ !




పోస్టాఫీస్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్‌సీ) పథకాన్ని సురక్షితమైన, గ్యారెంటీ రాబడిని కోరుకునే వ్యక్తులు మంచి పెట్టుబడి ఎంపికగా చూస్తారు. ప్రభుత్వ పథకం కావడంతో రిస్క్ తక్కువగా ఉంటుందనే భావనే ఇందుకు కారణం. అయితే ఈ స్కీమ్‌లో ఎంత పెట్టుబడి పెడితే ఎంత మొత్తం సమకూరుతుందో చాలామందికి సరైన అవగాహన ఉండదు. దానికి సంబంధించిన విషయాలు తెలుసుకోవడంతోపాటు ఈ పథకం కీలక అంశాలను కింద చూద్దాం.

**పోస్టాఫీస్ ఎన్ఎస్‌సీ పథకం**

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్‌సీ) అనేది భారతీయ తపాలా కార్యాలయం అందించే స్థిర ఆదాయ పెట్టుబడి పథకం. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద స్థిరమైన రాబడులు, పన్ను ప్రయోజనాల హామీతో చిన్న, మధ్యతరహా పెట్టుబడిదారులను పొదుపు చేయడానికి ప్రోత్సహించడానికి దీన్ని రూపొందించారు.

కీలక ఫీచర్లు..

రిస్క్‌లేని పెట్టుబడి: భారత ప్రభుత్వ మద్దతు ఉండడంతో ఎన్ఎస్‌సీను సురక్షితమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తున్నారు.

ఫిక్స్‌డ్ వడ్డీ రేటు: వడ్డీ రేటును ఏటా ఫిక్స్ చేసి కాంపౌండ్ చేస్తారు. 2024 మొదటి త్రైమాసిక కాలం నాటికి వడ్డీ రేటు ఏడాదికి 7.7 శాతంగా ఉంది.

పన్ను ప్రయోజనాలు: రూ.1.5 లక్షల వరకు పెట్టుబడులకు సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపు లభిస్తుంది.

గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు: పెట్టుబడిదారులు ఎన్ఎస్‌సీలో చేసే ఇన్వెస్ట్‌మెంట్‌కు గరిష్ట పరిమితి లేదు. ఎంతైనా పెట్టుబడి పెట్టుకోవచ్చు.

చక్రవడ్డీ: వడ్డీని ఏటా తిరిగి పెట్టుబడిగా పెడతారు. ఇది మెచ్యూరిటీ సమయంలో అధిక రాబడిని అందిస్తుంది.

కనీస పెట్టుబడి: కనీస పెట్టుబడి మొత్తం రూ.1,000.

ఐదేళ్ల తరువాత ఎంత వస్తుంది?

ఐదేళ్ల కాలపరిమితికి ఎన్ఎస్‌సీ పథకంలో పెట్టుబడి చేస్తే రూ.80,000 ఇన్వెస్ట్‌మెంట్‌కు మెచ్యూరిటీ మొత్తం కింది విధంగా ఉంటుంది.(రూ.ల్లో)

| ఏడాది | అసలు | వడ్డీ | మొత్తం |
|---|---|---|---|
| 1 | 80,000 | 6,160 | 86,160 |
| 2 | 86,160 | 6,633 | 92,793 |
| 3 | 92,793 | 7,145 | 99,938 |
| 4 | 99,938 | 7,695 | 1,07,633 |
| 5 | 1,07,633 | 8,286 | 1,15,919 |

పేరు మార్చుకుంటే రూ.8,600 కోట్లు ఆఫర్!

ఎక్స్(గతంలో ట్విటర్) సీఈఓ ఎలాన్ మస్క్ వికీపీడియా పేరు మార్చుకుంటే ఏకంగా ఒక బిలియన్ అమెరికన్ డాలర్లు(రూ.8,600 కోట్లు) ఇస్తానని ఆఫర్ చేశారు. గతంలో ఈమేరకు వికీపీడియా పేరు మార్పునకు సంబంధించి ఒక బిలియన్ డాలర్లు చెల్లిస్తానని చెప్పారు. తాజాగా ఓ నెటిజన్ మస్క్‌ను 'ఈ ఆఫర? ఇంకా ఉందా' అని ప్రశ్నించారు. దాంతో మస్క్ తన ట్విటర్‌లో స్పందిస్తూ 'ఆఫర్ ఉంది. రండి.. పేరు మార్చండి' అంటూ అదే విషయాన్ని మళ్లీ ధ్రువీకరించారు.

**వివాదం నేపథ్యం**

వికీపీడియాతో కొనసాగుతున్న వైరంలో భాగంగా మస్క్ ఈ ఆఫర్ ప్రకటించారు. వికీపీడియా ఆర్థిక పద్ధతులు, రాజకీయ పక్షపాతం కారణంగా మస్క్ ఈ విమర్శలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో వికీపీడియాను 'వేక్పీడియా' అని సంబోధించిన ఆయన, తన అనుచరులు ఈ వేదికకు విరాళాలు ఇవ్వడం మానేయాలని కోరారు. వికీమీడియా ఫౌండేషన్ తన నిధులను ముఖ్యంగా డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్ క్లూజన్ (డీఈఐ) కార్యక్రమాలకు కేటాయిస్తున్న నేపథ్యంలో మస్క్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలిసింది. మస్క్ వికీపీడియాపై గతంలో చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నారా అని నెటిజన్లు వేసిన ప్రశ్నలకు మస్క్ సూటిగా స్పందించారు. వికీపీడియా పేరు మార్పునకు సంబంధించి 'ఈ ఆఫర్ ఇప్పటికీ ఉందా?' అని మస్క్‌ను ట్విటర్‌లో కోట్ చేస్తూ జాన్స్ మీమ్స్ అనే యూజర్ చేసిన ట్వీట్‌కు సమాధానంగా మస్క్ స్పందించారు. 'ఆఫర్ ఇంకా ఉంది. రండి, పేరు మార్చండి..' అని తెలిపారు. వికీపీడియాకు 'డికిపీడియా'గా పేరు మార్పును ప్రతిపాదించారు.

**నెటిజన్ల స్పందన**

మస్క్ ఆఫర్‌కు సామాజిక మాధ్యమాల్లో మిశ్రమ స్పందన వస్తోంది. కొంతమంది వికీపీడియా నిధుల నిర్వహణపై మస్క్‌కు ఏం సంబంధం? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇంకొందరు లాభాపేక్ష లేని సంస్థలు తమ వద్ద ఉన్న వనరులను ఎలా నిర్వహిస్తున్నాయనే దానిపై అందరి దృష్టిని ఆకర్షిస్తున్నట్లు చెబుతున్నారు. మస్క్ విమర్శలు కొనసాగుతున్నప్పటికీ వికీపీడియా నమ్మదగిన, పారదర్శక ప్లాట్‌ఫామ్ అని పేర్కొంటూ సంస్థ వ్యవస్థాపకుడు జిమ్మీ వేల్స్ తెలిపారు. అయితే మస్క్ ప్రతిపాదనపై మాత్రం ఏవిధంగానూ స్పందించలేదు.

# భారత్‌లో ప్రవేశించేందుకు సిద్ధమవుతున్న టెస్లా



ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పునరుత్పాదక ఇంధన రంగాల్లో గ్లోబల్ లీడర్‌గా ఉన్న టెస్లా ఇంక్ భారత మార్కెట్లోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌ల మధ్య సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో కొన్ని వాణిజ్య అంశాలపై చర్చించారు. అందులో భాగంగా టెస్లా భారత్‌లో ప్రవేశానికి సంబంధించిన అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. దాంతో త్వరలో దీనిపై నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు సమాచారం. ఈ అనుమానాలకు ఊతమిచ్చేలా ముంబై, ఢిల్లీలో కస్టమర్ ఫేసింగ్, బ్యాకెండ్ పొజిషన్లలో పని చేసేందుకు 13 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు టెస్లా ప్రకటించింది. దాంతో టెస్టా భారత్‌లో ప్రవేశించేందుకు అడ్డంకులు తొలిగే అవకాశం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.

**వ్యూహాత్మక ఎత్తుగడ..**

టెస్లా భారతదేశంలో నియామకాలు చేపట్టాలని తీసుకున్న నిర్ణయం దేశంలో తన ఉనికిని స్థాపించే దిశగా ఒక కీలక అడుగుగా భావిస్తున్నారు. సర్వీస్ టెక్నీషియన్, టెస్లా అడ్వైజర్, ఇన్‌సైడ్ సేల్స్ అడ్వైజర్, స్టోర్ మేనేజర్, బిజినెస్ ఆపరేషన్స్ అనలిస్ట్ వంటి పోస్టులను ఈ మేరకు భర్తీ చేయనున్నారు. హైఎండ్ కార్లపై దిగుమతి సుంకాన్ని భారతదేశం ఇటీవల 110% నుంచి 70%కు తగ్గించిన తరువాత ఇలా నియామకాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. టెస్లా వంటి లగ్జరీ కార్ల తయారీదారులు మార్కెట్లోకి ప్రవేశించడం ఆర్థికంగా మరింత లాభదాయకంగా మారనుందని కొందరు అభిప్రాయపడుతున్నారు.

**భారత మార్కెట్లో అవకాశాలు**

చైనా వంటి దేశాలతో పోలిస్తే భారత ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ ఇంకా తక్కువగానే ఉంది. 2024లో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు 1,00,000 యూనిట్లకు దగ్గరగా ఉన్నందున భారత ప్రభుత్వం ఈ రంగంలో మరింత వృద్ధి తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. అందుకోసం ఎలక్ట్రిక్ వాహన తయారీదారులకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఈ వ్యవహారం టెస్లాకు గణనీయమైన అవకాశాన్ని అందించనుంది. 2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను సాధించడానికి దేశం కట్టుబడి ఉంది. అందుకోసం సుస్థిర ఇంధన పరిష్కారాలను ప్రోత్సహించడంలో భాగంగా టెస్లా వంటి కంపెనీలకు కేంద్రం ఆమోదముద్ర వేసే అవకాశాలు కనిపిస్తున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.

**స్టార్ లింక్‌కు గ్రీన్ సిగ్నల్..?**

ఇటీవల మస్క్-మోదీల మధ్య జరిగిన సమావేశం అనంతరం మస్క్‌కు చెందిన శాటిలైట్ బ్రాడ్ బ్యాండ్ సర్వీస్ స్టార్ లింక్ భారత మార్కెట్లోకి ప్రవేశించడంపై కూడా చర్చ జరుగుతుంది. ట్రాయ్ ఆంక్షల కారణంగా స్టార్ లింక్ భారత్‌లోకి ప్రవేశించడం ఆలస్యం అవుతుంది. అయితే మోదీ, మస్క్ ఇద్దరూ ఈ సమస్యలను పరిష్కరించడానికి ఆసక్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. స్టార్ లింక్ లైసెన్సింగ్ సవాళ్ల పరిష్కారానికి భారత ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఇది రెండు దేశాల మధ్య సాంకేతిక సహకారాన్ని పెంపొందించడానికి మార్గం సుగమం చేస్తుందని కొందరు అధికారులు తెలియజేస్తున్నారు.

# బెల్లంముక్కతో ఎన్నో సమస్యలు దూరం

**వీటితో కలిపి తింటే సూపర్ బెనిఫిట్స్!**

**బీపీ, రక్తహీనత, అజీర్తి నెలసరి సమస్యలకు చెక్**

**విటమిన్లతో పాటు అనేక ఖనిజాలు పుష్కలం!**



జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా? అయితే బెల్లం తినాల్సిందే! మలబద్ధకం సమస్య వేధిస్తోందా? దానికీ బెల్లమే పరిష్కారం! నెలసరి నొప్పులతో బాధపడుతున్నారా? బెల్లం ఉందిగా! ఇలా చెప్పుకుంటూ పోతే బెల్లం తింటే నయం కాని అనారోగ్యమంటూ ఉండదంటే అది అతిశయోక్తి కాదని నిపుణులు చెబుతుంటారు. అయితే ఈ బెల్లాన్ని నేరుగా కంటే కొన్ని పదార్థాలతో కలిపి తీసుకుంటే దాని సుగుణాలు రెట్టింపు అవుతాయంటున్నారు. ఫలితంగా ఆయా ఆరోగ్య సమస్యల్ని తగ్గించడంలో బెల్లం మరింత ప్రభావవంతంగా పని చేస్తుందని వెల్లడిస్తున్నారు. అజీర్తి దగ్గర నుంచి ఆకలిని అదుపు చేసే దాకా, నెలసరి సమస్యల్ని తగ్గించడం నుంచి చనుబాలు ఉత్పత్తి చేసే దాకా ఇలా ప్రతి ఒక్కటీ బెల్లంతో ముడిపడి ఉంటుందని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బెల్లాన్ని ఏయే పదార్థాలతో కలిపి తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయో ఇప్పుడు తెలుసుకుందాం. బెల్లంలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఎన్నో ఖనిజాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బి-కాంప్లెక్స్, సి, డి 2, ఇ వంటి విటమిన్లు నిండి ఉన్న బెల్లాన్ని తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయని వెల్లడిస్తున్నారు. దీని వల్ల బీపీని అదుపు చేయడం, శరీరానికి తక్షణ శక్తిని అందించడం, నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం కలిగించడం, రక్తహీనతను తగ్గుతుందని వివరిస్తున్నారు.

### బెల్లం నెయ్యి

ఈ రెండూ కలిపి తీసుకుంటే మలబద్ధకం సమస్య నుంచి విముక్తి పొందచ్చు. బెల్లంంధని యాలు: ఇలా తీసుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, నొప్పుల నుంచి విముక్తి పొందచ్చు. ఇంకా స్పాటింగ్ మాత్రమే అవుతోందని బాధపడే వారికి ఆ సమస్య



తగ్గి ఎప్పటిలాగే పిరియడ్స్ ప్రారంభమవుతాయట.

### బెల్లం సోంపు

ఇది నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. అంతేకాకుండా దంతాలపై పాచి పేరుకుపోకుండా చూసుకోవచ్చు.

### బెల్లం మెంతులు

ఇలా రెండు కలిపి తీసుకుంటే జుట్టు ఆరోగ్యం రెట్టింపు అవుతుంది. కుదుళ్లు దృఢంగా మారడమే కాకుండా.. తెల్ల జుట్టు రాకుండా జాగ్రత్తపడచ్చు.

### బెల్లం గోంధ్

ఎముకల్ని దృఢంగా చేయడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ చక్కగా



ఉపకరిస్తుందని నిపుణులు అంటున్నార. అలాగే పాలిచ్చే తల్లులు తీసుకుంటే చనుబాలు పుష్కలంగా ఉత్పత్తి అవుతాయని తెలిపారు.

### బెల్లం అలీవ్ గింజలు

మనం తీసుకునే ఆహారంలోని ఫోలికామ్లం, ఐరన్‌ను శరీరం త్వరగా గ్రహించేందుకు ఈ ఫుడ్ కాంబినేషన్ తోడ్పడుతుందని తెలిపారు. ఇక చర్మంపై ఏర్పడిన పిగ్మెంటేషన్‌ని తగ్గించడంతో పాటు జుట్టు పెరుగుదలకూ దోహదం చేస్తుందని వివరించారు.

### బెల్లం నువ్వులు

ఈ రెండింటిని కలిపి తినడం వల్ల దగ్గు, జలుబు, ఫ్లూ వంటివి దరిచేరకుండా కాపాడుతుంది.

### బెల్లంంపల్లీలు

శరీరంలో సత్తువను పెంచడానికి, ఆకలిని అదుపు చేయడానికి, ఆహారపు కోరికల్ని తగ్గించడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ అద్భుతంగా పని చేస్తుందని నిపుణులు అంటున్నారు.

బెల్లంంపసుపు: ఈ రెండూ కలిపి తీసుకుంటే రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు.

బెల్లంంశొంఠి పొడి: వీటిని కలిపి తినడం వల్ల జ్వరం నుంచి త్వరగా కోలుకోవచ్చు. ఇంకా శరీరంలోని వాపును తగ్గించడానికి ఇది దోహదం చేస్తుంది.

# 'ఇవి తింటే యూరిక్ యాసిడ్ తగ్గిపోతుంది'

**బెస్ట్ రిజల్స్ కోసం ఎప్పుడు తినాలి ?**

**ఈ 6 పదార్థాలు తీసుకుంటే యూరిక్ యాసిడ్ తగ్గతుందట!**

**ఎలా తీసుకుంటే మంచి లాభాలు ఉంటాయో తెలుసా ?**

ఈ మధ్య కాలంలో చాలా మంది యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. శరీరంలో యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరగడం వల్ల నొప్పితో పాటు గౌట్, కిడ్నీలో రాళ్లు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో అనేక మందులతో పాటు ఆహార నియమాలు పాటిస్తుంటారు. అయితే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు.. యూరిక్ యాసిడ్ స్థాయులను తగ్గేలా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటి వాటిని ఎప్పుడు, ఎలా తినాలో ఇప్పుడు తెలుసుకుందాం. యూరిక్ యాసిడ్ఎలా ఏర్పడుతుంది. మనం రోజూ తీసుకునే ఆహారంలోని ప్రొటీన్ల నుంచి ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నం చెంది యూరిక్ యాసిడ్‌గా ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన యూరిక్ యాసిడ్ ఎప్పటికప్పుడూ మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. కానీ కొన్ని సందర్భాల్లో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉత్పత్తి కాగా, అంతే స్థాయిలో మూత్రం ద్వారా సరిగ్గా బయటకు వెళ్లనప్పుడు సమస్య వస్తుంది. యూరిక్ యాసిడ్ విసర్జన సరిగ్గా జరగక అది రక్తంలోని నిలిచిపోతుంది. అలా నిలిచిపోయిన యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోయి హైపర్? యూరిసిమియాకు దారి తీస్తుంది.



**వాల్ నట్స్ :** ఇందులో పుష్కలంగా ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వాపు, నొప్పిని తగ్గించడంలో బాగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంకా యూరిక్ యాసిడ్‌ను తొలగించి కిడ్నీ పనితీరును మెరుగపరచడంలోనూ సాయపడుతుందని వెల్లడిస్తున్నారు. 2-3 వాల్ నట్స్‌ను ముందు రోజు రాత్రి నీటిలో నానబెట్టాలి. అనంతరం పరగడుపునే తినవచ్చని లేదా స్మూతీలు, సలాడ్?తో పాటు తీసుకోవాలని చెబుతున్నారు.

**పిస్తా :** పిస్తాల్లో పాలీఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు గుణాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఇవి యూరిక్ యాసిడ్, వాపు పెరిగేందుకు కారణమైన ఆక్సిడేటివ్ స్ట్రెస్‌తో పోరాడుతుందని వివరిస్తున్నారు. ఇంకా ఇందులోని ఆరోగ్యకరమైన పోషకాలు జీర్ణక్రియను మెరుగపరచడంలో సాయపడతాయని తెలిపారు. సుమారు 15 పిస్తాలను ఉదయాన్నే తినాలని చెబుతున్నారు. అయితే, వీటిని వేయించకుండా, ఎలాంటి ఉప్పు లేకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉప్పుతో తీసుకుంటే కిడ్నీ పనితీరుపై చెడు ప్రభావం చూపిస్తుందని తెలిపారు.

**బాదం :** బాదంలో జీర్ణక్రియను పెంచే, యూరిక్ యాసిడ్ లెవల్స్‌ను అదుపులో పెట్టే మెగ్నీషియం పోషకాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇది శరీరంలోని యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంతో పాటు కిడ్నీ పనితీరును పెంచుతుందని వివరిస్తున్నారు. 5-6 బాదంను రాత్రి పూట నీటిలో నానబెట్టి ఉదయాన్నే వాటి పొట్టును తీసి ఖాళీ కడుపుతో తినాలని చెబుతున్నారు. అలా తినలేకపోతే మిక్సీ పట్టి పాలల్లో లేదా ఓట్ మీల్‌లో కలిపి తాగాలని అంటున్నారు.

**జీడిపప్పు :** మెగ్నీషియంతో పాటు హెల్దీ ఫ్యాట్ లభించే అద్భుతమైన పదార్థాల్లో జీడిపప్పు ఒకటి. ఇవి వాపును తగ్గించడంతో పాటు జీర్ణక్రియను పెంచడంలో సహాయ పడతాయని నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇందులో ప్యూరిన్స్ తక్కువగా ఉండడం వల్ల యూరిక్ యాసిడ్ అదుపులో ఉంటుందని వివరిస్తున్నారు. ఉదయాన్నే 4-5 జీడిపప్పులను ఎలాంటి ఉప్పు లేకుండానే తినాలని చెబుతున్నారు. వీలైతే ఇతర నట్స్‌తో తీసుకుంటే సమతుల పోషకాలు అందుతాయని తెలిపారు.

**డేట్స్ (ఖర్జూర) :** ఇందులో ఫైబర్, పొటాషియం లాంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రెండూ యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంతో పాటు కిడ్నీ పనితీరును మెరుగుపరుస్తాయని అంటున్నారు. ఇంకా సహజంగానే శక్తిని పెంచేలా చేస్తుందని వివరిస్తున్నారు. ఉదయాన్నే 1-2 డేట్స్ నేరుగానే తినాలని లేదా స్మూతీలు, సలాడ్‌లో కలిపి తీసుకోవచ్చని చెబుతున్నారు.

**బ్రెజిల్ నట్స్ :** ఇందులో వాపును తగ్గించే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్న సెలీనియం పుష్కలంగా ఉంటుందని తెలిపారు. ఇంకా ఇది యూరిక్ యాసిడ్?ను బయటకు పంపి కిడ్నీలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందని వివరిస్తున్నారు. రోజూ 1-2 బ్రెజిల్ నట్స్ తినాలని.. అతిగా తింటే సెలీనియం శరీరానికి హానికరమని అంటున్నారు. ఉదయాన్నే నేరుగా లేకపోతే గ్రైండ్ చేసి తీసుకోవచ్చని చెబుతున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# షుగర్ పేషెంట్లు ఈ 6 పండ్లను అసలు తినకూడదట!

**గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువుంటే షుగర్ లెవల్స్ పెరుగుతాయట!**

**ఇవి ఎక్కువగా ఉండే పండ్లు**

ప్రతి రోజు పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతుంటారు. కానీ, మధుమేహంతో బాధపడే వారు మాత్రం పండ్లు తినాలంటే భయపడుతుంటారు. పండ్లలో చక్కెరస్థాయి ఎక్కువగా ఉంటుందని.. వాటిని తింటే రక్తంలో షుగర్ స్థాయులు పెరుగుతాయని



భయపడుతుంటారు. ముఖ్యంగా కొన్ని పండ్లను తీసుకుంటే మాత్రం చక్కెర స్థాయులు పెరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2002లో అనే అధ్యయనంలోనూ ఈ విషయం తేలింది. ఈ నేపథ్యంలోనే ఆ పండ్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

మనం రోజూ తీసుకునే ఆహారంలో ఉండే కార్బోహైడ్రేట్స్ వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు పెరుగుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా రక్తంలో చక్కెర స్థాయి ఎంత మేర పెరుగుతుందో తెలిపే కొలమానాన్నే గ్లైసెమిక్ ఇండెక్స్ అంటుంటారు. తీసుకునే ఆహారంలో చక్కెర స్థాయి 55కు మించకుండా ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ అని, 56-69 మధ్య ఉంటే మధ్యస్థ, 70కి మించి ఉంటే అధిక గ్లైసెమిక్ ఇండెక్స్‌గా విభజిస్తుంటారు. అయితే, మధుమేహం ఉన్నవారు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను తినాలని నిపుణులు సూచిస్తున్నారు. మధ్యస్థ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను తక్కువగా తింటే మంచిదని సలహా ఇస్తున్నారు. (రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి)

**పుచ్చకాయ :** వేసవిలో వచ్చే పుచ్చకాయలో అనేక పోషకాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇందులో 72-80 వరకు గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని.. ఫలితంగా ఎక్కువ షుగర్ స్థాయులు ఉంటాయని తెలిపారు. అందుకే దీనిని వీలైనంత తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**అరటి:** సీజన్?తో సంబంధం లేకుండా ఉండే అరటిలో పండిన శాతం ఆధారంగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని వెల్లడిస్తున్నారు. అరటి కాయలో 42-62 వరకు ఉంటుందని.. పండిన తర్వాత ఇంకా ఎక్కువగానే ఉంటుందని వివరిస్తున్నారు. అందుకే వీటిని తక్కువగా తినాలని సూచిస్తున్నారు.

**పైనాపిల్:** ఇందులో సహజసిద్ధమైన చక్కెరలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఫలితంగా ఇది తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయని వెల్లడిస్తున్నారు. అందుకే తక్కువ మోతాదులో తినాలని సూచిస్తున్నారు.

**మామిడికాయ:** వేసవిలో మాత్రమే లభించే మామిడికాయ అంటే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. దీంతో ఎక్కువగా తింటుంటారు. ఇందులో 51-60 గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని, ఫ్రక్టోజ్, సూక్రోజ్ శాతం సైతం అధికంగా ఉంటుందని చెబుతున్నారు. చక్కెర స్థాయులు పెరగకుండా ఉండాలంటే దీనిని తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**ద్రాక్ష:** ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగానే ఉంటుందని.. కానీ చిన్నగా ఉండడం వల్ల ఎక్కువగా తీసుకుంటామని అంటున్నారు. ఫలితంగా చక్కెర స్థాయులు పెరుగుతాయని చెబుతు న్నారు. అందుకే వీలైనంత తక్కువగా ద్రాక్షను తినాలని సూచిస్తున్నారు.

**చెర్రీలు:** చెర్రీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ స్థాయులు రకరకాలుగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. వీలైనంత తక్కువగా తినాలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచ నలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఇవి తింటే స్ట్రోక్ వచ్చే ఛాన్స్ తక్కువట



మీకు 30 ఏళ్లు దాటాయా? అయితే మీరు తినే ఆహారంలో ఈ పదార్థాలు చేర్చుకుంటే మంచిదట! వీటిని మీ డైట్?లో జతచేసుకోవడం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువని నిపుణులు చెబుతున్నారు. మన జీర్ణవ్యవస్థకు మెదడు ఆరోగ్యానికి మధ్య సంబంధం ఉందని 18వ శతాబ్దంలోనే శాస్త్రవేత్తలు కనిపెట్టారు. ఈ నేపథ్యంలోనే వాటిపైన మరింత అధ్యయనం చేశారు. ఇందులో భాగంగా జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియా.. మెదడు ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో పరిశీలించారు. ఇందులో శరీరంలోని రెండు ప్రధాన భాగాలైన జీర్ణవాహిక, కేంద్ర నాడీ వ్యవస్థ మధ్య పరస్పర కమ్యూనికేషన్ జరిగినట్లు తేల్చారు. ప్రోబయాటిక్స్ గుణాలున్న ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండి మెదడును రక్షిస్తుందని వెల్లడించారు. మరోవైపు జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియా సంఖ్య పెరగడం వల్ల దీర్ఘకాలంలో స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తేల్చారు. 2025లో అనే అధ్యయనంలో తేలింది. ఈ నేపథ్యంలోనే జీర్ణవ్యవస్థ, మెదడు మధ్య ఉన్న సంబంధంపై చైనాకు చెందిన ఫుడాన్ యూనివర్సిటీ పరిశోధకులు అధ్యయనం చేశారు. నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేష్ సర్వేలోని డేటాను సేకరించి పరిశీలించారు. ఇందులో 20ఏళ్లు దాటిన వివిధ ప్రాంతాలు, వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న 48,677 మంది వివరాలు సేకరించారు. వీరికి జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని పెంచే అవకాడోలు, బ్రకోలీ, కాఫీ, శనగలు, క్రాన్?బెర్రీలు, డెయిరీ పదార్థాలు, సోయా, తృణధాన్యాలు ఆధారంగా ఎక్కువ స్కోర్లు ఇచ్చారు. దీంతో పాటు ప్రాసెస్ చేసిన ఆహారం, మాంసం తీసుకున్నవారికి తక్కువ స్కోర్లు ఇచ్చి విభజించారు. ఇందులో 20-29 ఏళ్ల మధ్య ఉన్నవారిలో ఎలాంటి మార్పులను గమనించలేదని పరిశోధకులు వెల్లడించారు. అదే 30 ఏళ్లు దాటినవారిలో జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటే.. స్ట్రోక్ వచ్చే అవకాశం తగ్గినట్లు కనిపెట్టారు. ముఖ్యంగా ఆకుకూరలు, వివిధ రకాల పోషకాలు ఉన్న ఆహారం తినేవారిలో స్ట్రోక్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం తక్కువని తెలిపారు. మరోవైపు జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా లేకపోవడం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని 2022లో అధ్యయనంలో తేలింది. జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవుల సమతుల్యంగా లేకపోవడం వల్ల హైపర్ టెన్షన్, డయాబెటిస్, ఊబకాయం, జీర్ణక్రియ సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇవన్నీ దీర్ఘకాలంలో స్ట్రోక్?కు దారితీసే ప్రమాదం ఉందని వివరించారు. అధిక రక్తపోటు, అధిక చక్కెర స్థాయుల, జీర్ణక్రియ సమస్యల వల్ల మెదడులో రక్తం గడ్డకట్టే అవకాశం ఉంటుందని వెల్లడించారు.

# రోజూ ఇవి వాడితే కిడ్నీలు ఫెయిల్ అయ్యే ఛాన్స్

**పెయిన్ కిల్లర్స్ అతిగా వాడడం వల్ల కిడ్నీ ఫెయిల్**

**కిడ్నీలు దెబ్బతినకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలివే**



మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటి. ఆహారం జీర్ణమయ్యే సమయంలో ఏర్పడే మలినాలు, శరీరంలో జరిగే జీవక్రియలో ఏర్పడే వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడూ తొలగించి ఆరోగ్యంగా ఉండేలా కిడ్నీలు సాయంచేస్తాయి. అయితే, ఇటీవల కాలంలో అనేక కారణాల వల్ల చాలా మంది కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి కారణం సరైన ఆహారం తీసుకోకపోవడం, అధిక రక్తపోటు అని చాలా మంది అనుకుంటారు. కానీ, రోజూవారీ జీవితంలో ఉపయోగించే కొన్ని వస్తువుల వల్ల కూడా మన మూత్ర పిండాలు దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఫెయిర్ నెస్ క్రీమలు: చాలా మంది ఉపయోగించే ఫెయిర్ నెస్ క్రీముల వల్ల కిడ్నీలు దెబ్బతింటాయని నిపుణులు అంటున్నారు. ఇందులో మెలనిన్ ఉత్పత్తిని అడ్డుకునేందుకు వాడే హానికారక మెర్క్యురీ అధికంగా ఉంటుందని.. దీనిని చర్మం గ్రహించడం వల్ల శరీరంలోకి చేరి కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉందని వెల్లడించారు. దీర్ఘకాలం పాటు మెర్క్యురీతో కూడిన సౌందర్య ఉత్పత్తులను వాడడం వల్ల కిడ్నీ ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకోసమే ఇలాంటి ఉత్పత్తులు కొనేముందు అందులోని పదార్థాలను చూడాలని.. అవసరమైతే డెర్మటాలజిస్ట్‌ను సంప్రదించాలని సూచించారు.

**హెర్బల్ సప్లిమెంట్లు :** హెర్బల్ సప్లిమెంట్లను పార్మా మందులకు ప్రత్యామ్నాయంగా భావిస్తుంటారు చాలా మంది. అయితే, వీటిపై నేచురల్, హెర్బల్ అని పెట్టినా సరే.. సరిగ్గా పరీక్షించకపోవడం వల్ల కొన్ని ఉత్పత్తుల్లో హానికారక రసాయనాలు కలిపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఆర్సనిక్, లెడ్, మెర్క్యురీ వంటి విషపూరిత పదార్థాలను వాడడం వల్ల అవి శరీరంలో పేరుకుపోయి కిడ్నీలను దెబ్బతీస్తాయని తెలిపారు. అందుకే హెర్బల్ ఉత్పత్తులను వాడే ముందు డాక్టర్లను సంప్రదించాలని.. మంచి పేరున్న బ్రాండ్ ఉత్పత్తులను వాడాలని సూచిస్తున్నారు.

**పెయిన్ కిల్లర్స్ :** మనలో చాలా మంది తల, కండరాల నొప్పులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు నేరుగా షాపునకు వెళ్లి పెయిన్ కిల్లర్స్ తీసుకుంటారు. అయితే, ఈ మందులు స్వల్పకాలం నొప్పిని తగ్గించినా.. దీర్ఘకాలంలో అనేక ఇబ్బందులను తెస్తాయని నిపుణులు వెల్లడించారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని వివరిస్తున్నారు. వీటిని తరచూగా తీసుకోవడం వల్ల కిడ్నీలకు రక్త సరఫరాను తగ్గి ఫలితంగా కిడ్నీలు ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

**గ్రీన్ టీ :** ప్రపంచంలోనే ఆరోగ్యకరమైన పానీయాల్లో గ్రీన్ టీకి ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటుంటారు. కానీ, గ్రీన్ టీని ఎక్కువగా తాగడం వల్ల (రోజుకు అర లీటర్ కంటే ఎక్కువ) కిడ్నీలు ఫెయిల్ అవుతాయని మీకు తెలుసా? ఇందులో ఉండే ఆక్సలెట్స్.. క్యాల్షియంతో కలిసి కిడ్నీలో రాళ్లు ఏర్పడేలా చేస్తాయని వెల్లడించారు. అలా అని మొత్తంగా గ్రీన్ టీని మానేయాల్సిన అవసరం లేదని.. కానీ ఎక్కువ మోతాదులో తీసుకోకూడదని సూచిస్తున్నారు. మీకు ఇప్పటికే కిడ్నీలో రాళ్లు సమస్య ఉంటే తక్కువ మోతాదులో తాగాలని సలహా ఇస్తున్నారు.

**ప్రొటీన్ సప్లిమెంట్లు :** పోషకాహార లోపం ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారు వ్యాయామంలో భాగంగా ప్రొటీన్



సప్లిమెంట్లను తీసుకుంటారు. కండరాలు పెరగడానికి చాలా మంది పౌడర్లు, షేక్స్ తీసుకుంటారు. అయితే, వీటిని అతిగా తీసుకోవడం వల్ల కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మనం తీసుకునే ప్రొటీన్లను ఫిల్టర్ చేసే బాధ్యత కిడ్నీలపై ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రొటీన్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల వాటిని ఫిల్టర్ చేయలేక కిడ్నీపై ఒత్తిడి పెరిగి సమస్యలు వస్తాయని వివరించారు. అందుకే వీటిని మరీ ఎక్కువగా కాకుండా.. తగిన మోతాదులో తీసుకోవాలని అవసరమైతే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. హెయిర్ స్ట్రెయిటెనింగ్ ఉత్పత్తులు: కొంతమంది తరచూగా హెయిర్ స్ట్రెయిటెనింగ్ చేసుంకుంటారు. ఇందుకోసం మార్కెట్లో దొరికే కొన్ని ఉత్పత్తులను వాడుతుంటారు. అయితే, ఇందులో ఉండే గ్లైయాక్లాలిక్ యాసిడ్ చర్మం ద్వారా శరీరంలోకి చేరి కిడ్నీలను దెబ్బ తీస్తాయని వెల్లడిస్తున్నారు.